RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:146 FRIDAY ,NOVEMBER 06 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :146 శుక్రవారం, నవంబర్ 06, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

బేతుపల్లి చెరువు ప్రమాదం నుంచి 11 మంది రెస్క్యూ సిబ్బంది సురక్షితం..

రాత్రంతా చెట్లను పట్టుకుని ప్రాణాలు దక్కించుకున్న వైనం..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్ద చెరువులో బుధవారం మత్స్యకారులను కాపాడేందుకు వెళ్లిన ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది బోటు బోల్తా పడిన ఘటనలో గల్లంతైన 11 మంది సురక్షితంగా బయటపడ్డారు. వరద ఉధృతి ఒక్కసారిగా పెరగడంతో 2లో

రాష్ట్రంలో ఆగని బియ్యం అక్రమ నిల్వలు

తనిఖీలు తీవ్రతరం చేసినా మారని వర్తకులు..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ, ఎన్ఫోర్స్ మెంట్ విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ, జీఎస్టీ విభాగాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ బియ్యం అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలకు కళ్లెం పడటం లేదు. ప్రత్యేకించి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో వరుస దాడులు జరుగుతున్నా వర్తకులు, రైస్ మిల్లర్ల తీరులో మార్పు రాకపోవడం గమనార్హం. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు బియ్యాన్ని విక్రయిస్తుండటంతో సగటు వినియోగదారులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. పౌరసరఫరాల శాఖ మిగతా2లో



భూగర్భ జలాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్ రాష్ట్రంలో భూగర్భ జలాల పరిరక్షణ, పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల పెంపునకు చేపట్టాల్సిన చర్యలపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భూగర్భ జలాల అభివృద్ధికి చేపట్టే వివిధ ప్రాజెక్టులు, సహాయక చర్యలకు నిధుల కొరత లేకుండా చూస్తామని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే బడ్జెట్ కేటాయింపులకు మించి అదనపు నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. నీటి నిల్వలను పెంచడం, చెరువుల పూడిక తీత, రీఛార్జ్ వెల్స్ నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల, భూగర్భ మిగతా2లో



బీఆర్ఎస్‌లో పెరిగిన చేరికల జోరు

గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణలో భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకలాపాలను మరింత వేగవంతం చేసింది. పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లాల వారీగా పార్టీ బలోపేతంపై దృష్టి సారించడంతో గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతుండటంతో పార్టీలో చేరికల పర్వం జోరందుకుంది. గతంలో కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి అంశాలను గుర్తుచేసుకుంటూ నాయకులు బీఆర్ఎస్ గూటికి చేరుతున్నారు. కేటీఆర్ సమక్షంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, మిగతా2లో

కాంగ్రెస్ తమ ఓటమికి ఈవీఎంలు, ఈసీ కారణమంటూ

సాకులు వెతుక్కుంటోంది



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసి గెలవలేకపోయిన కాంగ్రెస్ పార్టీ తమ ఓటమికి ఈవీఎంలు, ఎన్నికల కమిషన్ కారణమంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు మిగతా2లో

రాష్ట్రవ్యాప్తంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు

ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వాములు కావాలి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు




దివ్యమైన దీపావళి సంబరాలు అందరూ భాగస్వాములు కావాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక అవరోధాలు ఎదురైనా పేదల ఆత్మగౌరవానికి చిహ్నమైన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలన్న సంకల్పంతో ముందడుగు వేస్తోందని రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి మిగతా2లో

ప్రవళిక మృతితో ఆర్టీసీ కీలక నిర్ణయం..


- ప్రవళిక మృతితో అన్ని బస్సులకు దోర్లు తప్పనిసరి చేసిన ఆర్టీసీ
- దోర్లు మూసిన తర్వాతే బస్సులు కదలాలని ఆదేశాలు
- దోర్లు లేని బస్సులకు వెంటనే తలుపులు ఏర్పాటు చేయాలని సూచన
- టికెట్ వివాదంలో ప్రయాణికురాలు నెట్టడంతో ప్రవళికకు తీవ్ర గాయాలు
- చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిన మహిళా కండక్టర్



మహిళా కండక్టర్ ప్రవళిక మృతి తెలంగాణ ఆర్టీసీలో కీలక మార్పుకు దారితీసింది. ప్రయాణికుల భద్రతతో పాటు సిబ్బంది రక్షణకు సంస్థ కొత్త నిబంధన తీసుకొచ్చింది.

అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలు

సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ధ్వజం..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

ఖానామెట్‌లోని అయ్యప్ప సొసైటీ భూములను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు దుర్వినియోగం చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో ఆరోపించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో సుమారు 500 నుండి 700 వరకు అక్రమ భవనాలు వెలిశాయని, మరో 80 భవనాల నిర్మాణాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయని తెలిపారు. 2లో

నిజామాబాద్‌లో టీజీ సేఫ్ మెరుపు దాడులు

13 కేంద్రాల లైసెన్సులు సస్పెండ్, రూ.17 లక్షల ఆహార పదార్థాలు ధ్వంసం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి:నిజామాబాద్ జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, ఆహార తయారీ కేంద్రాలపై తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్) అధికారులు ఉక్కుపాదం మోపారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న 28 ఆహార తయారీ, విక్రయ సంస్థల్లో ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు ఏకకాలంలో మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

భూగర్భ జలాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్ రాష్ట్రంలో భూగర్భ జలాల పరిరక్షణ, పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల పెంపునకు చేపట్టాల్సిన చర్యలపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భూగర్భ జలాల అభివృద్ధికి చేపట్టే వివిధ ప్రాజెక్టులు, సహాయక చర్యలకు నిధుల కొరత లేకుండా చూస్తామని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే బడ్జెట్ కేటాయింపులకు మించి అదనపు నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. నీటి నిల్వలను పెంచడం, చెరువుల పూడిక తీత, రీఛార్జ్ వెల్స్ నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల, భూగర్భ జల వనరుల శాఖ ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పెరిగిన చేరికల జోరు గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం..

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ వైపు ఆకర్షితుల వు తుండటంతో పార్టీలో చేరికల పర్వం జోందుకు ంది. గతంలో కేసీఆర్ హయాంలో జరిగిన అభివృ ద్ధి, అమలైన సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి అంశాలను గుర్తుచేసుకుంటూ నాయకులు బీఆర్ఎస్ గూటికి చేరుతున్నారు. కేటీఆర్ సమక్షంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన పలువురు నేతలు, యువజన సంఘాల ప్రతినిధులు పార్టీ కండువా కప్పుకున్నారు. ముఖ్యంగా ఐటీ రంగాభివృ ద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ చూపిన చొరవతో యువకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ వైపు వస్తున్నారు. ఒకవైపు సీనియర్ నాయకులతో సంప్రదింపులు జరుపుతూనే, మరోవై పు రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కసం్తు, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను సంస్థాగ తంగా ముందుకు తీసుకెళ్తున్నారు. కేసీఆర్ దార్శనికత, కేటీఆర్ నాయకత్వం కలిసి పార్టీకి మళ్లీ పట్టు తెస్తున్నాయని గులాబీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలు..

తొలి విడతలో ప్రభుత్వం 4,50,000 ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 2,21,500 ఇళ్లలో గృహప్రవేశాలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. మరో 1,90,000 ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వెల్లడించారు.

దివ్యమైన దీపావళి సంబరాలు:

ఈ దీపావళి పండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో గృహప్రవేశాలు పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి రోజున వేడుకలు జరపనున్నారు.

అందరూ భాగస్వాములు కావాలి:

శాసనసభ్యులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, గృహనిర్మాణ శాఖ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. లబ్ధిదారులతో కలిసి 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకలను ఘనంగా నిర్వహించి, వారి జీవితాల్లో కాంతులు నింపాలని ఆయన

ఆన్ లైన్ విధానంలో టపాసులు కొనకండి.

-జిల్లా ఫైర్ అండ్ క్రాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ మజహర్..

తెలంగాణ పత్రిక గంభీరావుపేట

దీపావళి పర్వదినం సందర్భంగా కొనుగోలుదారులు ఆన్ లైన్ విధానంలో టపాసులు కొనుగోలు చేయవ ద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా ఫైర్ అండ్ క్రాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ మజహర్ వినియో గదారులకు గురువారం విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఆన్ లైన్ కొనుగోలు విధానం ద్వారా ఆర్డర్ పెట్టిన బాణాసంచా, రాకుండా వారు ఇష్టం వచ్చిన విధంగా సరుకును వినియోగదారునికి పంపిస్తున్నారు. దీంట్లో నాణ్యత లోపాలతో పాటు, అందులో ఉన్న వస్తువులు భద్రత లోపాలతో కూడి ఉంటాయి. ఏదైనా ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మీకు సరుకు పంపించిన తర్వాత అతను ఎక్కడ ఉంటాడో కూడా మీకు తెలిసే అవకాశం లేదు. కావున అప్రమత్తతే జాగ్రత్త చూపించిన బాణాసంచా ఒకటి ఉంటే అతడు వేరేది పంపించి వేరే కావున మోసం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఆర్డర్ కు ముందే డబ్బులు పంపిన వాళ్లకి సరుకులు కూడా రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సాప్ గ్రూపులో



ఆకర్షణీయంగా అడ్వర్టైజ్మెంట్లు తయారుచేసి వినియోగదారులను వలలో వేసుకునేందుకు అనేక రకాల ఆఫర్లను ప్రకటిస్తున్నా రు, ఈ ఆఫర్లన్నీ బూటకం మరియు మూసపూరి త0 .వీటిని ఏ ఒక్కరూ ప్రోత్సహించకూడదు. కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేయకూడదు. దీనివల్ల వినియోగదారునికి తీవ్రమైన నష్టం, మరి యు మానసిక వేదనకు గురిచేస్తున్నాయి. జిల్లావ్యా ప్తంగా అనుమతితో కూడిన బాణసంచా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేయడం జరిగింది రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో, జిల్లా కేంద్రంలో, అన్ని రకాల అనుమతులతో కూడిన లైసెన్స్ దుకాణాలను, రెవిన్యూ, అగ్నిమాపక, సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, పురపాలక సంఘం శాఖ, సమన్వయంతో, వారి యొక్క పర్యవేక్షణలో బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు అనుమతులు జారీ చేస్తున్నారు. వాటిలో కొనుగోలు చేసే ప్రయత్నం చేయండి. తద్వారా, మీరు కోరుకునే, మీకు నచ్చే బాణా సంచాను కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. మీకు వీలైన చోట మీరు నిరభ్యంతరంగా కొనుగోలు చేయవచ్చు. స్థానిక వ్యాపారాన్ని ప్రోత్సహించి , గ్రామీణ ప్రాంతాల ఆర్థిక ఆదాయాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి. దీపావళిని మన సొంత దుకాణాల్లో కొనుగోలు చేసి ఆనందపూర్వకంగా దీపావళి పర్వదినాన్ని రంగురంగుల బాణాసంచాతో, మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోండి.

పద్మశాలి ఆత్మగౌరవ భవనానికి కోకాపేటలో 2 ఎకరాల భూమి, రూ.5 కోట్లు కేటాయింపు..

-ప్రొసీడింగ్స్ అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

పద్మశాలి సామాజిక వర్గ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవనున్న ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ లోని కోకాపేట ప్రాంతంలో పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు, భవన నిర్మాణానికి రూ. 5 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పద్మశాలి ప్రతినిధులకు భూమి కేటాయింపు, నిధుల విడుదలకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని అందజేశారు.



ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా పద్మశాలి ప్రతినిధులు ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పద్మశాలి సామాజిక వర్గ అభ్యున్నతికి, ఐక్యతకు, ఆత్మగౌరవానికి ఈ భవనం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకటరమణ, పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంత అధ్యక్షులు కాపర్తి మురళి, తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకట నారాయణ, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత, పీసీసీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వర్‌తో పాటు పలువురు పద్మశాలి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ముంబాయి ఆంధ్ర మహాసభ ఎన్నికల్లో 'మన ప్రగతి ప్యానెల్' అఖండ విజయ ప్రభంజనం

అన్ని స్థానాలు కైవసం చేసుకుని చరిత్ర సృష్టించిన నాయకులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా:

ముంబాయి ఆంధ్ర మహాసభ ఎన్నికల్లో 'మన ప్రగతి ప్యానెల్' అద్భుతమైన, చారిత్రాత్మక విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. తెలుగు వారి సంక్షేమం, సంస్థ పురోగతి, సమాజ అభ్యున్నతే ధ్యేయంగా బరిలోకి దిగిన ఈ ప్యానెల్, పోటీ చేసిన మొత్తం 22 స్థానాలను ఏకపక్షంగా కైవసం చేసుకుని సంచలనం సృష్టించింది. ముంబాయి గడ్డపై తెలుగు జాతి సతా ను, ఐక్యతను మరోసారి చాటిచెప్పిన ఈ అపూర్వ విజయం పట్ల ముంబాయిలోని తెలుగు ప్రజలు, శ్రేయోభిలాషులు ఆనందంతో ఉప్పొంగిపోతూ రోడ్లపైకి వచ్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ మహా విజయం కేవలం గెలుపు మాత్రమే కాదు, దశాబ్దాలుగా తెలుగు ప్రజల హృదయాల్లో మన ప్యానెల్ పై ఉన్న నమ్మకానికి, అంకితభావానికి నిదర్శనమని చెప్పవచ్చు. ఈ చారిత్రాత్మక గెలుపు సందర్భంగా సైనీ కోలివాడలోని ఇందిరా నగర్‌లో నూతనంగా ఎన్నికైన



కార్యవర్గ సభ్యులకు, ధర్మకర్తలకు అత్యంత వైభవంగా, కన్నులపండువగా ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సిద్ధి వినాయక మందిరం ఆవరణలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుకలో సమాజ ప్రముఖులు, ప్రముఖులు, వేలాదిగా తరలివచ్చిన తెలుగు బంధువులు విజేతలను శాలువాలు, పూలగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ అభినందనల వర్షం కురిపించారు. ఈ ఎన్నికల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి అఖండ విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులు ఆన్ గుడ్డు (మదిరెడ్డి కొండారెడ్డి), వాసాల శ్రీహరి (వంశీ), సూంక ప్రభాకర్, అల్లె రమేష్, యాపురం వెంకటేశ్వర్, భోగ సదానందం, కుచినే బాలకిషన్, గుజ్జేటి కృపేందర్, ఆటుకొంచ మల్లేశ రావు, అల్లె శ్రీనివాస్, పొన్నం శ్రీనివాసులు, చిలివేరి చంద్రశేఖర్‌లతో పాటు సంఘ సభ్యులు అందరూ అంకితభావంతో పనిచేసి ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ముంబాయిలో తెలుగు వారి కీర్తి ప్రతిష్ఠలను మరింత ఇనుమడింపజేసేలా 'మన ప్రగతి ప్యానెల్' నాయకులు భవిష్యత్తులో మరిన్ని గొప్ప సేవా కార్యక్రమాలను చేపడతారన్న పూర్తి విశ్వాసం అందరిలోనూ వ్యక్తమవుతోంది. ఈ అపూర్వ విజయాన్ని అందించిన ప్రతి ఒక్క ఓటరుకు, శ్రమించిన ప్రతి కార్యకర్తకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాదర్, ముంబాయి ఆంధ్ర మహాసభ తరఫున రావుల సతీష్

బేతుపల్లి చెరువు ప్రమాదం నుంచి 11 మంది రెస్క్యూ సిబ్బంది సురక్షితం...

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్ద చెరువులో బుధవారం మత్స్యకారులను కాపాడేందుకు వెళ్లిన ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది బోటు బోల్తా పడిన ఘటనలో గల్లంతైన 11 మంది సురక్షితంగా బయటపడ్డారు. వరద ఉధృతి ఒక్కసారిగా పెరగడంతో బోటు కొట్టుకుపోయి, సిబ్బంది కిలోమీటరు మేర ప్రవాహంలో కొట్టుకుపోయి అక్కడక్కడ చెట్లను పట్టుకుని రాత్రంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపారు. తెల్లవారుజామున ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వీరిని సురక్షితంగా కాపాడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. చావు అంచుల దాకా వెళ్లి ప్రాణాలతో బయటపడిన ఈ మృత్యుంజయుల సాహసాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. దమ్మపేట మండలంలో గండ్లు పడిన ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పొంగులేటి, విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

రాష్ట్రంలో ఆగని బియ్యం అక్రమ నిల్వలు

హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ, జీఎస్టీ విభాగాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ బియ్యం అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలకు కళ్లెం పడటం లేదు. ప్రత్యేకించి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో వరుస దాడులు జరుగుతున్నా వర్తకులు, రైస్ మిల్లర్ల తీరులో మార్పు రాకపోవడం గమనార్హం. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు బియ్యాన్ని విక్రయిస్తుండటంతో సగటు వినియోగదారులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. పౌరసరఫరాల శాఖ అధికారులతో కొందరు వ్యాపారు లు కుమ్మక్కై ఇష్టారాజ్యంగా అక్రమ నిల్వలు పెంచుకుంటున్నారనే ఆరోపణ లు వ్యక్తమవుతున్నాయి. నిఘా కొరవడటంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నా అక్రమార్కులు ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ అంశాన్ని ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా పరిగణిస్తూ తనిఖీలను మరింత కఠినతరం చేయాలని ఆదేశించి నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో ఆశించిన మార్పు రావడం లేదని వాస్తవాలు వెల్లడిస్తున్నాయి. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు అక్రమ నిల్వదారులు, అధిక ధరలకు అమ్మే వర్తకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..!

కాంగ్రెస్ తమ ఓటమికి ఈవీఎంలు, ఈసీ కారణమంటూ సాకులు వెతుక్కుంటోంది

ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసి గెలవలేకపోయిన కాంగ్రెస్ పార్టీ తమ ఓటమికి ఈవీఎంలు, ఎన్నికల కమిషన్ కారణమంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు రామ్‌మాధవ్ మండిపడ్డారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీకి ఆశించిన స్పందన లభించలేదని ఆయన ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో ప్రజాస్వామ్యాన్ని హత్య చేసిన ప్రధానులుగా ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ నిలిచిపోయారని రామ్‌మాధవ్ విమర్శించారు. వివిధ దేశాల నుంచి భారతదేశానికి వచ్చిన కోటిమందికి పైగా అక్రమ వలసదారుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి వెంటనే తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ నిరంతరం తప్పుడు ప్రచారం చేస్తోందని ఆక్షేపించారు. బెంగాల్ తరహాలోనే రాబోయే రోజుల్లో తాము తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రవళిక మృతితో ఆర్టీసీ కీలక నిర్ణయం..

మహిళా కండక్టర్ ప్రవళిక మృతి తెలంగాణ ఆర్టీసీలో కీలక మార్పుకు దారితీసింది. ప్రయాణికుల భద్రతతో పాటు సిబ్బంది రక్షణకు సంస్థ కొత్త నిబంధన తీసుకొచ్చింది. ఇకపై ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిచే అన్ని బస్సులకు తప్పనిసరిగా డోర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. డోర్లు పూర్తిగా మూసిన తర్వాతే బస్సులు కదలాలని ఆదేశించింది. డోర్లు లేని బస్సులను గుర్తించి వెంటనే వాటిని అమర్చాలని అధికారులకు సూచించింది. ఆర్టీసీ పరిధిలోని అన్ని రకాల బస్సులకు ఈ నిబంధన వర్తించనుంది. ఇప్పటివరకు డోర్లు లేకుండా నడుస్తున్న బస్సులను గుర్తించి తక్షణమే తలుపులు ఏర్పాటు చేయాలని సంస్థ ఆదేశించింది. ఇకపై బస్సు బయలుదేరే ముందు డోర్లు మూసి ఉన్నాయో లేదో సిబ్బంది నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ప్రవళిక మృతి నేపథ్యంలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మణుగూరు డిపోకు చెందిన మహిళా కండక్టర్ ప్రవళిక విధుల్లో ఉండగా టికెట్ విషయంలో ఓ మహిళా ప్రయాణికురాలితో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ప్రయాణికురాలు ఆమెను బస్సు నుంచి బయటకు నెట్టివేయడంతో ప్రవళిక కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలించినా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలు

బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో సుమారు 500 నుండి 700 వరకు అక్రమ భవనాలు వెలిశాయని, మరో 80 భవనాల నిర్మాణాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయని తెలిపారు. కేవలం నోటరీల ద్వారా రిజిస్ట్రేషన్లు జరుపుతూ, హైకోర్టు ఉత్తర్వులను సైతం ఖాతరు చేయకుండా 10 నుండి 12 అంతస్తుల వరకు పర్మిషన్లు ఇస్తున్నారని ఆమె మండిపడ్డారు. సర్వే నంబర్ 11/18 నుండి 44 వరకు, అలాగే సర్వే నంబర్ 12లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. నెల రోజుల్లోగా అయ్యప్ప సొసైటీలోని అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోతే, తామే స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి ఆ భవనాలపై 'రెడ్ మార్క్' వేస్తామని కవిత హెచ్చరిస్తూ అల్టిమేటం జారీ చేశారు..

నిజామాబాద్‌లో టీజీ సేఫ్ మెరుపు దాడులు:

నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న 28 ఆహార తయారీ, విక్రయ సంస్థల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. ఈ దాడుల్లో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. వంటగదులు అత్యంత అపరిశుభ్రంగా ఉండటం, నాసిరకం ముడిసరకును వాడటం, గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులను నిల్వ ఉంచడం అధికారుల పరిశీలనలో బయటపడింది. అనేక కేంద్రాల్లో ఎలుకలు, ఈగలు, బొద్దింకలు సంచరిస్తుండగా.. కొన్ని చోట్ల ఉడికించిన, ఉడికించని పదార్థాలను కలిపి నిల్వ ఉంచినట్లు గుర్తించారు. తీవ్రమైన ఆహార భద్రతా లోపాలు ఉన్న 13 సంస్థల లైసెన్సులను అధికారులు తక్షణమే సస్పెండ్ చేయగా, మరో 12 కేంద్రాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తనిఖీల సందర్భంగా సుమారు రూ. 17.28 లక్షల విలువైన 9,645 కిలోల కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలను సీజ్ చేసి ధ్వంసం చేశారు. అనుమానాస్పదంగా ఉన్న 26 ఆహార నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు. ప్రజారోగ్యానికి భంగం కలిగించే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని టీజీ సేఫ్ అధికారులు స్పష్టం చేశారు.

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై పోలీసులు నిఘా







-జిల్లా వ్యాప్తంగా రాత్రి ఆకస్మిక తనిఖీలు.
-షీటర్ల ప్రస్తుత కార్యకలాపాలు , కదలికలపై ఆరా.
-నేరాలకు దూరంగా ఉంటూ, సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సెలింగ్.
-ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు.
-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 05:

బుధవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల ఇళ్లను, వారి కదలికలను పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రస్తుత కార్యకలాపాలు, జీవన విధానం, కదలికలపై ఆరా తీసి ,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నేర ప్రవృత్తికి దూరంగా ఉంటూ, సత్ప్ర వర్తనతో జీవించాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజా జీవనానికి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే హెచ్చరించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలి కలపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.భవిష్యత్తును దృష్టిలో ఉంచు కొని నేరాలకు దూరంగా ఉంటూ,సత్ప్రవర్తనతో జీవిస్తున్న వారిని గుర్తించి నిబంధనల ప్రకారం షీట్ల తొలగింపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ అధికారులు సూచించిన సమయాల్లో సంబంధిత వ్యక్తులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై బైండోవర్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని, నేరాలకు పాల్పడే వారు ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఎస్పీ హెచ్చరించారు.

మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు





-మనోవికాస సదస్సు సైకాలజిస్ట్ డా. పున్నంచందర్ పిలుపు
-మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ ,

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 05:

ప్రభుత్వ సాధారణ వైద్యశాల తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని స్థానిక పద్మశాలి సంఘంలో మనోవికాస సదస్సును నిర్వహించారు.సైకాలజిస్ట్ పున్నంచందర్ కనుకుంట్ల పాల్గొని మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి తగిన కౌన్సెలింగ్, చికిత్స తీసుకోవాలని తెలిపారు. మద్యపాన వ్యసనం గురించి మాట్లాడుతూ మద్యపానం వ్యక్తి ఆరోగ్యంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితులు, కుటుంబ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మద్యపానాన్ని ఆశ్రయించడం సరైన పద్ధతి కాదని, వ్యసనానికి గురైన వారు నిపుణుల సహాయంతో చికిత్స తీసుకోవాలని సూచించారు. పని ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, వ్యక్తిగత సమస్యల వల్ల మానసిక ఒత్తిడి ఏర్పడుతుందని తెలిపారు. సమస్యలను మనసులోనే దాచుకోకుండా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో పంచుకోవాలని, అవసర మైతే కౌన్సెలింగ్ తీసుకోవాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, ప్రతి సమస్యకు ఏదో ఒక పరిష్కారం ఉంటుందని తెలిపారు. ఆత్మహత్య ఆలోచనలు కలిగిన వ్యక్తులను ఒంటరిగా వదిలేయకుండా వారితో మాట్లాడి, ధైర్యం చెప్పి, వెంటనే నిపుణుల సహాయం అందించాలని కోరారు. కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు త్రిఫ్ట్, నేతన్న భీమా పథకాలలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం రచన మధుకర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బల్ల లక్ష్మీపతి, కార్యదర్శి మాదాను సత్యనారాయణ, గౌడ రాజమహేందర్, మాసం రాజేందర్, భోగ రంగయ్య, జెల్ల సదానందం, కొండి సంపత్, చింతకింది శ్రీకాంత్, ఆకేన శ్రీనివాస్, వేముల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్ సర్పంచ్ వట్టేలా నిర్మల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను కలిసిన రాంపూర్ శాలివాహన నాయకులు

కల్వకుర్తి నవంబర్ 5 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను హైదరాబాద్ లో వారి నివాసంలో రాంపూర్ గ్రామ శాలివాహన నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అదేవిధంగా శాలివాహన సంఘానికి కావలసిన సిమెంటు, సీకులు శాలివాహన సంఘానికి అందజేయాలని వెంకటేష్ ను కోరడం జరిగింది. ఇట్టి విషయంపై వెంకటేష్ సానుకూలంగా స్పందించి తప్పకుండా సంఘానికి సహాయం అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం సంఘం అధ్యక్షులకు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూ ర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ , ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు , మాజీ ఎంపిటిసి కటికల భీమమ్మ-యాదయ్య, మాజీ సర్పంచి మణెమ్మ-యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, శాలివాహన సంఘం అధ్యక్షులు: దుర్గాపురం వెంకటేష్, ఉపాధ్యక్షులు దుర్గపురం రాజు, నాయకులు: మాజీ డైరెక్టర్ ణ.శ్రీను,ణ.పెద్ద మల్ల య్య, డి.కృష్ణయ్య,డి.పెద్ద జంగయ్య, మాజీ డైరెక్టర్ ణ.జంగిలి, ణ.మల్లేష్ ణ. తిరుపతి, ణ.మల్లేష్, ణ. జంగిలి, ణ. అభిలాష్, ణ.నవీన్ తదితరులు పాల్గొన్నారు.



పాఠ్యాంశాలు నిత్యం సాధన చేయాలి





-ప్రణాళిక ప్రకారం చదవాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-కోనరావుపేట కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 05:

విద్యార్థులు అన్ని పాఠ్యాంశాలు నిత్యం సాధన చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. కిచెన్ లో మెనూ చార్ట్ పరిశీలించి.దానికి అనుగుణంగా భోజన పదార్థాలు సిద్ధం చేస్తుండగా, తనిఖీ చేశారు. కూరగాయలు, బియ్యం, పప్పుల నాణ్యత పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం అన్ని పాఠ్యాంశాలను చదవడం, రాయడం సాధన చేయాలని పేర్కొన్నారు. దీంతో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఏదైనా ఉద్యోగం, స్వయం ఉపాధిలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, జీ సీ డీ ఓ పద్మజ తదితరులు ఉన్నారు.

తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగారావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో రాజీవ్ కాలనీలో నల్లా ల కు చెర్రలు ఏర్పాటు



కల్వకుర్తి నవంబర్ 5 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం లింగారావుపల్లి గ్రామంలో ఇప్పటివరకు చెర్రాలు లేని నల్లాలకు గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి సొంత నిధుల నుండి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చెర్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. కావున, చెర్రాలు లేని నల్లాల ఇంటి యజమానులు గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించి తప్పనిసరిగా చెర్రాలు వేయించుకోవాలని తెలియజేయడమైనది. గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన చెర్రాలను ఎవరైనా తొలగించినా, ధ్వంసం చేసినా లేదా వాటి పనితీరుకు ఆటంకం కలిగించినా, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018 ప్రకారం నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీకి సహకరించి నీటి వృథాను అరికట్టాలని కోరడమైనది.

క్యాషియర్ నీ సన్మానించిన విడిసి సభ్యులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో విడిసి ఆధ్వర్యంలో బర్రోల్ల నర్సారెడ్డి నీ నూతన క్యాషియర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన క్యాషియర్ కి వీడిసి మరియు కాల్వ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ మంద సాహెందర్ మాట్లాడుతూ విడిసి అంటే విలేజ్ డెవలప్మెంట్ కమిటీ గ్రామంలో మంచి కార్యక్రమాలు చేయడానికి వీడిసి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పూజరం మహేష్ వైస్ క్యాషియర్ పెయింటర్ నవీన్ లక్ష్మీ నరసింహ స్వామి చైర్మన్ అంగూరి మహేందర్ దమ్మ మహేష్ చింతపండు నరసయ్య బి ప్రసాద్ సాదుల ప్రశాంత్ పాకాల రాజు నవీన్ మాజీ ఎంపీటీసీ నిర్మల్ చిన్నయ్య నిమ్మల లస్మయ్య చిట్టి గౌడ్ వడ్డే చిన్నయ్య తంబాకు నవీన్ గొల్ల పోతన్న తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి గులాబీ జెండాకు సారథి ఎవరు

-టికెట్ రేసులో దూసుకుపోతున్న ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి నవంబర్ 5 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీటికెట్ రేసులో తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముందజలో ఉన్నారని పార్టీ శ్రేణుల్లో జోరుగా చర్చ జరుగుతుంది నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున అభిమానులు జన ధారణ ఉంది ఇండ్లు లేని నీరు పేదలకు ఇండ్లకు స్టీల్ సిమెంటు పేద పిల్లలకు వందలాదిమందికి ఉచిత విద్య పేదవారికి ఇండ్లు ఎవరు చనిపోయిన దాన సంస్కారాలకు ఆర్థిక సాయం ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం దేవాలయాలకు సిమెంటు సీకులు అందజేయడం పేదవారికి ఆపద వచ్చిన అన్నా అంటే చాలు నేనున్నానంటూ ఆదుకుంటున్న వ్యక్తి ఉప్పల వెంకటేష్ బి ఆర్ ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ లాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ కోసం కష్టపడుతూ పని చేస్తున్న నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది నియోజవర్గ స్థాయి ఏ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా ఎదురైనా తక్షణమే వారి ఇంటికి వెళ్లి స్వయంగా పరామర్శించడం ఉప్పల వెంకటేష్ ప్రత్యేకత నియోజకవర్గానికి వచ్చిన ప్రతిసారి మండలాలలోని కార్యకర్తలకు నాయకులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రజా సమస్యలపై ఎదురిండి పోరాటం చేయడం రైతుల పక్షాన నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోరాటం చేయడం ఆయన నింబంధత కు పట్టుదలకు నిదర్శనం కార్యకర్తలు అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకొని పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారు నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు అందుకే బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం ఉప్పల వెంకటేష్ కు టికెట్టు కేటాయిస్తే కల్వకుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగురవేసి కెసిఆర్ కు కానుకగా ఇస్తారని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

24 రోజులుగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె కొనసాగుతోంది;

-ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ, సమాన వేతనం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్.



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 05:

జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరింది. ఉద్యోగులు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తూ, తమ డిమాండ్ల పై తక్షణ నిర్ణయం కోసం ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సమ్మె వేదికను సందర్శించిన కార్యకర్తలు, సంఘాల ప్రతినిధులు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఘన సంఘీ భావం ప్రకటించారు. ప్రజారోగ్య వ్యవస్థలో కీలక సేవలు అందిస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల డిమాండ్లు దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమ బద్ధీకరించాలి. "సమాన పనికి సమాన వేతనం" సూత్రాన్ని అమలు చేయాలి. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ చర్యలు అందించాలి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 వేల మందికిపైగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటున్నట్లు సమాచారం. వారిలో ఎక్కువ మంది మహిళ లేనని, ఉద్యోగ భద్రత లేకుండా సేవలందిస్తున్నారని ఉద్యోగ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి .ప్రభుత్వానికి విజ్ఞప్తి సమ్మె నాయకులు, మద్దతుదారులు ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో చర్చలు నిర్వహించి, వారి న్యాయమైన డిమాండ్లకు పరిష్కారం అందించాలని కోరారు. న్యాయం జరిగే వరకు ఉద్యోగులకు అండగా నిలబడతామని సంఘీభావ కార్యకర్తలు భరోసా ఇచ్చారు. ఉద్యోగులు తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

పెద్ద శంకరంపేట్‌ను కరువు మండలంగా ప్రకటించాలి

-మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిలి

పెద్ద శంకరంపేట్ మండలంలో వర్షాభావంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పెద్ద శంకరంపేట్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని, అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కరువుతో రైతులు అప్పుల పాలవుతుంటే స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కాంగ్రెస్



ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నిలిచిపోయిన రైతుబంధు నిధులను తక్షణమే ఖాతాల్లో జమ చేయాలని, రైతుబీమాను కొనసాగించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగల్ శ్రీనివాస్. మాజీ ఎంపిటిసి దత్తు. మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.వెంకట్ రెడ్డి.సురేష్ గౌడ్. విట్టల్ గౌడ్. శంకర్ గౌడ్.అంజయ్య.అధిక సం ఖ్యలో బిఆర్ఎస్ నాయకులు .కార్యకర్తలు పాల్గొన్నారు.



టిజెజెపసి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు చింతపండు నరసయ్యకు ఘనంగా సన్మానించిన కాల్వ గ్రామస్తులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో విడిసి ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు చింతపండు నరసయ్యనీ వీడిసి మరియు కాల్వ గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ మంద సాహెందర్ మాట్లాడుతూ మా కాల్వ గ్రామంలో నుంచి తెలంగాణ



జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా అయినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు రాబోయే కాలంలో కూడా ఇలా పెద్ద హోదాలు అందుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పూజరం మహేష్ వైస్ క్యాషియర్ పెయింటర్ నవీన్ లక్ష్మీ నరసింహ స్వామి చైర్మన్ అంగూరి మహేందర్ గ్రామ ఉపసర్పంచ్ కడ్తాల్ హరికృష్ణ దమ్మ మహేష్ చింతపండు నరసయ్య బి ప్రసాద్ సాదుల ప్రశాంత్ పాకాల రాజు నవీన్ మాజీ ఎంపీటీసీ నిర్మల్ చిన్నయ్య నిమ్మల లస్మయ్య చిట్టి గౌడ్ వడ్డే చిన్నయ్య తంబాకు నవీన్ గొల్ల పోతన్న తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ విద్యాలయాల్లో సకల సౌకర్యాలు

-విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి,వసతి గదులు, మౌలిక వసతుల కల్పన

-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శంకుస్థాపన

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 05:

కొనరావుపేట,ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రజా ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.56 లక్షలతో నూతన వసతి గృహం, టాయిలెట్స్, రూ. 9 లక్షల 50 వేలతో భవిత కేంద్ర నిర్మాణానికి, రూ. 30 లక్షలతో ఐకేపీ గోడౌన్ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించగా... ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై శిలాఫలకాన్ని కాలనీ ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నూతన తరగతి, వసతి గదులు, మౌలిక వసతుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నదని వివరించారు. అలాగే అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచిందని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, అలాగే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను నిర్మించనున్నదని అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసిందని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతుంది స్పష్టం చేశారు. విద్యార్థులు వసతులు సద్వినియోగం చేసుకోవాలని, మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

త్వరితగతిన పూర్తి చేయాలి

కేజీబీవీ, భవిత సెంటర్, ఐకేపీ గోడౌన్ నిర్మాణ పనులను త్వరితగతిన మొదలుపెట్టి గడువులోగా



పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఆయా పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రూ. 30 లక్షలతో ఐకేపీ గోడౌన్ .కోనరావుపేట మండల కేంద్రంలో రూ. 30 లక్షలతో ఐకేపీ గోడౌన్ నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం భూమి పూజ చేశారు. గోడౌన్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మెన్లు చేపూరి గంగాధర్, బొమ్మెన భాస్కర్ రావు, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, కోనరావుపేట సర్పంచ్ కాశిరామ్, సర్పంచుల ఫోరం మండలా ధ్యక్షుడు బోయిని దేవరాజు తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, జీసీడీఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల హక్కుల కోసం... సమానత్వంతో కూడిన ప్రజా తెలంగాణ కోసం!

-ప్రజలే మా శక్తి -- ప్రజల శ్రేయస్సే మా లక్ష్యం కుతాడి శివరాజ్

కరీంనగర్ జిల్లా నవంబర్ 5 (తెలంగాణ పత్రికా ప్రతినిధి)

తెలంగాణ జనతా పార్టీ (టిజెపి) అనేది కేవలం ఎన్నికల్లో పోటీ చేయడానికి ఏర్పడిన రాజకీయ పార్టీ మాత్రమే కాదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నించే, ప్రజల హక్కుల కోసం పోరాడే, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం కృషి చేసే రాజకీయ పార్టీతో పాటు ప్రజా ఉద్యమ సంస్థగా ముందుకు సాగాలనేది మా సంకల్పం.

మా పార్టీ సిద్ధాంతం ఏమిటి?

సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవితం లభించాలి. కులం, మతం, ప్రాంతం, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడికి న్యాయం జరగాలి. పేదవాడికి న్యాయం అందాలి. కార్మికుడికి గౌరవం దక్కాలి. రైతుకు భరోసా ఉండాలి. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. మహిళలకు రక్షణతో పాటు సమాన హక్కులు కల్పించాలి. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు వేయడం మాత్రమే కాదు. ప్రభుత్వాలను ప్రశ్నించడం, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజల హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడటం కూడా ప్రజాస్వామ్యంలో భాగమే.

"తెలంగాణ జనతా పార్టీ ప్రధాన లక్ష్యాలు"

1. పేద ప్రజల సంక్షేమం

పేద కుటుంబాలకు నాణ్యమైన ఉచిత విద్య, మెరుగైన వైద్యం అందుబాటులోకి రావాలి. అర్హులైన నిరుపేదలకు ఇల్లు, తాగునీరు, ఆహారం, కనీస జీవన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలి.


2. నిరుద్యోగ యువతకు ఉపాధ్ని

తెలంగాణలో చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఎదురుచూసే పరిస్థితి మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి. యువతకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి, పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

3. కార్మికుల హక్కుల పరిరక్షణ

భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, హమాలీలు, పారిశుద్ధ్య కార్మికులు తదితర కార్మికులకు కనీస వేతనాలు, భద్రత, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలి. కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రావాల్సిన ప్రయోజనాలు వెంటనే అందేలా పోరాడాలి.

4. మహిళలకు సమాన హక్కులు



మహిళలకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులు, వివక్షకు వ్యతిరేకంగా నిలబడాలి.

5. విద్యార్థులకు నాణ్యమైన విద్య

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేయాలి. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి. విద్య వ్యాపారంగా మారకుండా, ప్రతి పేద విద్యార్థికి విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వాన్ని కోరాలి.

6. సామాజిక న్యాయం -- సమానత్వం

దళితులు, ఆదివాసీలు, బీసీలు, మైనారిటీలు, అణగారిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలు అందాలి. కులవివక్ష, అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలి. సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవం, సమానత్వం ఉండాలి.

7. రైతులు, వ్యవసాయ కార్మికుల సంక్షేమం

రైతులకు గిట్టుబాటు ధరలు, సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండాలి. వ్యవసాయ కార్మికులకు ఉపాధి, కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించాలి.

8. తెలంగాణ ఉద్యమకారుల గౌరవం

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి. అర్హులైన ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్, ఇళ్ల స్థలాలు, ఇతర సంక్షేమ సదుపాయాలు కల్పించాలని పార్టీ కృషి చేస్తుంది.

9. అవినీతి, అక్రమాలపై పోరాటం

10. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, ప్రజాధనం దుర్వినియోగం, అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నించాలి. సమాచార హక్కు చట్టం, ప్రజా ఫిర్యాదులు, చట్టపరమైన మార్గాల ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేయాలి.

10. సమగ్ర తెలంగాణ అభివృద్ధి

హైదరాబాద్‌కే పరిమితం కాకుండా తెలంగాణలోని అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలి. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరగాలి.

మా పోరాట మార్గం

తెలంగాణ జనతా పార్టీ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటుంది. ప్రజా సమావేశాలు, చర్చా వేదికలు, సదస్సులు, వినతిపత్రాలు, అధికారులకు ఫిర్యాదులు, అవసరమైన సందర్భాల్లో శాంతియుత ప్రజాస్వామ్య నిరసనల ద్వారా ప్రజల గొంతుకగా నిలుస్తుంది. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం మా బాధ్యత. ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండటం మా విధానం కాదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజా సమస్యలపై నిష్పక్షపాతంగా ప్రశ్నిస్తాం. మంచి పనులను స్వాగతిస్తాం, ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తాం. యువతకు, మేధావులకు, ప్రజలకు మా ఆహ్వానం తెలంగాణలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలి. రాజకీయాలు అంటే కేవలం పదవులు, అధికారం, వ్యక్తిగత ప్రయోజనాలు మాత్రమే కాదు. రాజకీయాలు అంటే ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం. ప్రజా సమస్యలపై ఆలోచించే మేధావులు, నిరుద్యోగ యువత, మహిళలు, కార్మికులు, విద్యార్థులు, రైతులు, సామాజిక ఉద్యమకారులు తెలంగాణ జనతా పార్టీతో కలిసి ప్రజాస్వామ్య పోరాటంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాం. మన హక్కుల కోసం మనమే గొంతెత్తాలి. మన ప్రాంత అభివృద్ధి కోసం మనమే ముందుకు రావాలి. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం సాధించడానికి ఐక్యంగా కృషి చేయాలి. మా ఆశయం పదవులు కాదు -- ప్రజల జీవితాల్లో మార్పు. మా లక్ష్యం అధికారం మాత్రమే కాదు -- ప్రజలకు న్యాయం. మా ప్రయాణం రాజకీయాలకే పరిమితం కాదు -- ప్రజాసేవే మా ప్రధాన మార్గం. రండి... ప్రజల గొంతుకగా నిలుద్దాం. అన్యాయాన్ని ప్రశ్నిద్దాం. హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుదాం. ప్రజా తెలంగాణ నిర్మాణానికి కృషి చేద్దాం. ప్రజలే మా శక్తి -- ప్రజల శ్రేయస్సే మా లక్ష్యం! న్యాయం మా లక్ష్యం -- సమానత్వం మా ఆశయం -- ప్రజాసేవే మా మార్గం!

హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించి

-మెరుగైన వైద్య సేవలు అందించాలి....

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 05:





జిల్లాలో హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, సరైన చికిత్స అందించేందుకు ప్రతి ఏఎన్ఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ సూచించారు.జిల్లాలోని ఏఎన్ఎంల అందరికీ హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, నమోదు, పర్యవేక్షణ, చికిత్స మరియు తదుపరి వైద్య సేవలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ, గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటిక ప్పుడు పర్యవేక్షిస్తూ, రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం తదితర సమస్యలతో బాధపడుతున్న గర్భిణులను ముందుగానే గుర్తించాలని తెలిపారు. హైరిస్క్ గర్భిణులను సంబంధిత వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉంచి, అవసరమైన పరీక్షలు, చికిత్సలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. గర్భి ణులందరికీ నిర్ణీత సమయంలో ఏ ఎన్ సి పరీక్షలు నిర్వహించి, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియో గంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాతా శిశు ఆరోగ్య కార్యక్రమ అధికారి డాక్టర్ నాగేందర్ బాబు హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, ప్రమాదకర పరిస్థితుల అంచనా, రిఫరల్ విధానం, చికిత్స నిరంతర పర్యవేక్షణపై ఏఎన్ఎంలకు శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ కార్యక్రమ అధికారి డాక్టర్ రామకృష్ణ, జిల్లా ఇమ్యునై జేషన్ కార్యక్రమ అధికారి డాక్టర్ సంపత్, ఏఎన్ఎ ంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖమ్మం కొత్తగూడెం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 5



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి కొత్తగూడెం నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రకటన. గ్రాడ్యుయేట్ల హక్కులే ఎజెండా అని టీఆర్ఎస్(డీ) స్పష్టీకరణ. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డిని నియమించినట్లు టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారా యణ ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రకటిస్తూ పార్టీ లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణను వివరించారు. మరిన్ని కనుగొనండి లైవ్ స్ట్రీమింగ్ తెలంగాణ ప్రత్యేకతలు జిల్లా వార్తలు ఈ సందర్భంగా నరాల సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాల్లో రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్గా విశిష్ట సేవలు అందించారని, కోవిడ్ సమయంలో వేలాది మందికి సహాయం చేశారని తెలిపారు. ఆయనకు సుదీర్ఘ రాజకీయ, సామాజిక అనుభవం ఉందన్నారు. గ్రాడ్యుయేట్ల గొంతుకగా, నిరుద్యోగుల ఆశాజ్యోతిగా, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మాధారం అంగన్వాడీకి పక్కా భవనం నిర్మించాలి గ్రాడ్యుయేట్ల హక్కులే తమ ఎజెండా అని, ఉద్యోగం, ఉపాధి, విద్య, ఆర్థిక భరోసా తమ పార్టీ ప్రధాన లక్ష్యాలని వెల్లడించారు. గ్రాడ్యుయేట్ల కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి నియోజకవర్గంలో గ్రాడ్యు యేట్ల ప్రతినిధుల కమిటీలు ఏర్పాటు చేస్తామని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రజాసంఘాలు, లెక్చరర్ల సంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, న్యాయ వాద సంఘాలు తమ పార్టీకి మద్దతు తెలిపాయని అన్నారు. ఎమ్మెల్సీ అంటే పదవి కాదని.. బాధ్యత అని పేర్కొన్నారు.మురుసు తుపాను బీభత్సం పోగళ్లపల్లిలో నీటమునిగిన పంటలు అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్గా సేవలందించానని, కాంగ్రెస్ పార్టీలో 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల విధానాలను విమర్శించారు. తాను ఎమ్మెల్సీగా ఎన్నికైతే నిరుద్యోగ యువత, గ్రాడ్యుయేట్ల అభివృద్ధి కోసం నిధులను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు కృషి చేస్తానన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన భూముల కొనుగోళ్లపై ఉన్న ఆంక్షల కారణంగా భూముల విలువ పెరగడం లేద ని, తద్వారా గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి సాధిం చలేకపోతున్నారని అభిప్రాయపడ్డారు. 1/70 చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ప్రకటించారు. జిల్లాలో గిరిజనేతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పి ంచే అంశంపై కూడా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

సేవాలాల్ మహారాజ్ ఆలోచన విధానాన్ని అందరు పాటించాలి

-బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి

సారంగాపూర్, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ధర్మనాయక్ తండలో సేవాలాల్ మందిరంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనులకు రిజర్వేషన్లు 6 శాతం ఉంటే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేసీఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చారని కెసిఆర్ తండాలన్నీ గ్రామ పంచాయతీగా చేశారని తెలిపారు. ఇక్కడ మీకు గ్రామం ఏర్పడి గ్రామ పంచాయతీ చేయబట్టి మీ రోడ్లు మీ మురికి కాలువలు మీరు చేయించు కోగలుగుతున్నారని తెలిపారు. కెసిఆర్ ప్రతి గ్రామం పచ్చదనంతో వెల్లి విరియాలని పల్లె ప్రకృతి వనాలను ప్రారంభించారని అన్నారు. గతంలో లేని విధంగా క్రీడా ప్రాంగణాలు మిషన్ భగీరథ వైకుంఠ ధామాలు ఏర్పాటు చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఇతరులకు మనకు వ్యత్యసం చూపించా లని అన్నారు. కెసిఆర్ పాలన గ్రామాలకు ఒక గుర్తింపు తెచ్చిందని తెలిపారు. ఈ రోజు హరితహారం మాయం అయిపోయిందని ప్రతి గ్రామంలో నర్సరీ ఉండే మొక్కల పెంపకం ఉండే గ్రామ పంచాయ తీలకు టాక్టర్లు ఇవ్వడం వల్ల శుభకార్యాలకు ఆశు భకార్యాలకు అన్నిటికీ పని కొస్తున్నాయని అన్నారు. పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో ఉద్యోగా లు కూడా అంతే ముఖ్యమని ఆనాడు కేసీఆర్ పాలన సౌలభ్య ంతో పాటు విద్య వైద్య సదుపాయాలు మెరుగు పరచాలని తెలంగాణలో ఉన్న పది జిల్లాలను 33 జిల్లాలకు పెంచారని తెలిపారు. విద్య వైద్య మెరుగుప రచాలని ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సేవాలాల్ మహారాజ్ ఆలోచన విధానాన్ని కేసీఆర్ అమలు చేశారని ఆ దిశగా అందరు పని చేయండని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భూక్య సంతోష్ ఆకుల రమేష్ చెట్లపల్లి రమభాస్కర్ మండల అధ్యక్షుడు తేలు రాజు సత్యం రావు ఆకుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యస్‌డపిసి సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 5



సింగరేణి వ్యాప్తముగా గల ఎస్‌డపిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా 02.11.2026 నుండి నాలుగు రోజుల పాటు కొత్తగూడెం ఎస్‌డపిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన 60వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సంధర్భముగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగినదని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్‌డ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్‌డ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక అయిన యస్. సత్యనారాయణ, సి. శ్రీశైలం కు బహుమతి ప్రదానం గావించారు. జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యావసర వస్తువులు వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, కె.రాజనర్సు, జూనియర్ ఇన్స్ పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవంగరలో పీహెచ్‌సీ ఏర్పాటుతో.. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం

-ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పాయిలి యాకలక్ష్మి

పెద్దవంగర, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి ఎరుకల సమ్మయ్య గౌడ్ :



పెద్దవంగరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రత్యేక చొరవ చూపిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి గంట్లకుంట గ్రామ సర్పంచ్ పాయిలి యాకలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. పీహెచ్‌సీ అందుబా టులోకి రావడంతో గంట్లకుంటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గతంలో చిన్నపాటి అనారోగ్య సమస్యలకు సైతం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. ప్రస్తుతం పెద్దవంగరలో పీహెచ్‌సీ ఏర్పాటు కావడంతో గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య మౌలిక వసతుల బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తోందని, ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం, ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. గంట్లకుంట గ్రామ ప్రజలు పెద్దవంగర పీహెచ్‌సీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పాయిలి యాకలక్ష్మి కోరారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పీహెచ్‌సీ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ-శ్రమ్‌తో కార్మికులకు భరోసా

-బేల్ తరొడ లో అవగాహన సదస్సు



తానూర్: 05నవంబర్(తెలంగాణ పత్రిక)

అసంఘటిత రంగ కార్మికులందరూ ఈ-శ్రమ్ కార్డులు నమోదు చేసుకోవాలని డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ దత్తు సూచించారు. గురువారం తానూర్ మండలంలోని బేల్ తరొడ గ్రామంలో ఈ-శ్రమ్ కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తు మాట్లాడుతూ ఈ-శ్రమ్ కార్డు ద్వారా కార్మికులకు రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. అర్హులైన ప్రతి కార్మికుడు కార్డు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు పురుషోత్తం, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బాబుషా, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హబ్సీపూర్ గ్రామంలో ఎల్ నినో

-ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు



జగిత్యాల, రూరల్ నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామంలో జిల్లా కళాకారుల బృందం ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళా బృందం సభ్యులు పాటలు నాటికల ద్వారా ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణంలో వచ్చే మార్పులు వర్షాభావ పరిస్థితులు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. వర్షాల కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి పంటల మార్పిడి నీటి పొదుపు భూగర్భ జలాల సంరక్షణ గురించి రైతులకు సలహాలు సూచన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ జమున రాజేందర్ హాజరై మాట్లాడుతూ వాతావరణ మార్పుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ సూచనలు పాటించి నష్టాలను నివారించడానికి ఆరుతడి పాటలను మాత్రమే వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పల్లవి వార్డు సభ్యులు గ్రామ రైతులు మహిళలు కళాకారులు పరుశు రాం గౌడ్ పలిగిరి రాజేందర్ మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

వరి కోతల ఆనంతరం పంట అవశేషాలను కాల్చడం నేరం

-వ్యవసాయ శాఖ అధికారిణి వినీల రైతులకు సూచన



జగిత్యాల, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేతు భాచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మోతె గ్రామ పంచాయతీ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారిణి బీ. వినీల వరి కోతల ఆనంతరం పంట అవశేషాలను కాల్చడం నేరమని భూమి సారం తగ్గి పోషక విలువలు కనుమరుగవుతాయని వాతావరణ కాలుష్యం పెరిగి భూమి లోని సూక్ష్మ పోషకాలు సూక్ష్మ జీవులు నశిస్తాయని తెలిపారు. పశువులకు పశుగ్రాసం కూడా ఉపయోగపడుతుంది అన్నారు. ఎల్ లినో ప్రభావంతో రాబోయే యాసంగి మాసంలో వరికి బదులుగా అరుతడి పంటలు పెసర కొయ్య మక్క నువ్వులు కూరగాయల తోట పంటలు పండించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగెపు మహేష్ ఉప సర్పంచ్ పిట్ట పద్మ కార్యదర్శి బాలే ప్రమోద్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల పట్టణంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండ ముందస్తు చర్యలు

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



జగిత్యాల, నవంబరు 5 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ ప్రజలకు భవిష్యత్తులో త్రాగునీటి సమస్య తలెత్తకుండ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏకిన్ పూర్ శివారులోని ఎస్సారెస్పీ దగ్గర నుంచి తాళ్ల చెరువుకు అలైన్‌మెంట్ ద్వారా నీటిని నింపి అక్కడి నుంచి నీటిని శుద్ధి (ఫిల్టర్) చేసి పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఏవైనా అంతరాయాలు ఏర్పడిన కరువు పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో ఈ ప్రత్యామ్నాయ విధానం ద్వారా పట్టణ ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీటిని అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలైన్‌మెంట్ పనుల వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత రైతులతో ముందస్తుగా చర్చించి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ ప్రత్యామ్నాయ నీటి సరఫరా విధానం అందుబాటులోకి వస్తే కోరుట్ల పట్టణంలో భవిష్యత్తులో త్రాగునీటి సమస్య తలెత్తకుండ నివారించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జీవాకర్ తహసిల్దార్ కృష్ణచైతన్య మున్సిపల్ కమిషనర్ ఇరిగేషన్ రెవిన్యూ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతు దివస్ అవార్డ్ అందుకున్న విజయ దంపతులను సన్మానించిన

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సారంగాపూర్, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన రైతు బండారి విజయ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ మహిళా రైతు దివస్ అవార్డ్ అందుకున్న సందర్భంగా రైతు దంపతులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బండారి విజయ వెంకటేష్ రైతులకు ఆదర్శ ప్రాయమని మార్కెట్ లో డిమాండ్ ఉన్న లాభదాయక పంటలు పండించాలని మూస పద్ధతిలో కాకుండా నూతన పంటలను సాగు చేయాలని విజయ దంపతులను రైతులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతులకు ఏక కాలంలో రుణ మాఫీ దేశ చరిత్రలో లేదని అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం కృషి చేస్తోందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎల్ నీనో పై ప్రభుత్వం గత 6 నెలలుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టిన సంగతి రైతులకు తెలుసునని ప్రతి పక్షాలు కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రభుత్వ పక్షాన అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

‘డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 5.0’







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 5

కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్లలో డిజిటల్ సాధికారత పెంపు కోసం నిర్వహిస్తున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 5.0 లో భాగంగా శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సి.ఈ.ఆర్ క్లబ్, రుద్రంపూర్ నందు, సింగరేణి బొగ్గు గనుల భవిష్యనిధి సంస్థలు సంయుక్తంగా సిఎంపిఎఫ్ పెన్షన్ పొందువారికి, సిపిఆర్ఎంఎస్ కార్డులు గల మాజీ ఉద్యోగులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్. 1 వంశీధర్ కుసుంబ రీజినల్ కమిషనర్ కమిషనర్.2 ఎం. కనకమ్మ, సిఎంపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శ్రీనివాస్ సులోచన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గతంలో మాజీ సింగరేణి ఉద్యోగులు జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ కొరకు అనేక పర్యాయాలు నెట్ సెంటర్ లలో తిరుగుతూ అనేక ఇబ్బందులు గురయ్యారని వారి యొక్క అవసరార్థం, ప్రస్తుతం పెన్షనర్స్ వారి లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ ను వారి స్మార్ట్ ఫోన్లలో చేసుకొనుటకు వెసులుబాటు ను కలిగిస్తూ డిజిటలైజేషన్ యాప్ ను డెవలప్ చేసిన సీఎంపిఎఫ్ వారి సంబంధిత బృందానికి సింగరేణి మాజీ ఉద్యోగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని సీఎంపిఎఫ్ సంబంధిత వారు ఈ డిజిటలైజేషన్ యాప్ లో ఎలా జీవన్ ప్రమాన్ లైఫ్ సర్టిఫికెట్ ను అప్డేట్ చేసుకోవాలో పవర్ ప్లాంట్ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేస్తారని ప్రతి ఒక్కరు వారి సలహాలను సూచనలను తీసుకొని వారి యొక్క జీవన్ ప్రమాన్ లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ లను వారి ఫోన్ లలోనే చేసుకొని వారి ఇబ్బందులను తొలగించుకోవాలని ఈ సందర్భంగా హాజరైన మాజీ సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులకు తెలియజేశారు. మరి ముఖ్యంగా ఈ మధ్యకాలంలో సైబర్ క్రైమ్స్ ఎక్కువగా ఉన్నాయని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ యొక్క పెన్షన్ కు సంబంధించిన ఓటిపి వస్తుందని ఆ ఓటిపిని మాకు తెలిపినట్లైతే మేము అప్డేట్ చేసి మీకు జీవన్ ప్రమాణం లైఫ్ సర్టిఫికెట్ చేపిస్తామని ఎవరైనా చెప్పినట్లే అలాంటి ప్రలోభాలకు లోను కాకుండా సంబంధిత సీఎంపిఎఫ్ కార్యాలయముకు వెళ్లి సంప్రదించలని కానీ అటువంటి ఫోన్ కాల్స్ కు స్పందించి వారి యొక్క బ్యాంకు ఖాతాలలోని నగదును కోల్పోవద్దని తెలియజేశారు అనంతరం సీఎంపిఎఫ్ సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులకు లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే విధానాన్ని ప్రదర్శించి తెలియజేశారు, అలాగే హాజరైన సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులు ఇప్పటివరకు జీవన్ ప్రమాణ్ చేసుకొని వారు ఎవరైనా ఉంటే వారికి ఈ యాప్ ద్వారా సింగరేణి సిఎంపిఎఫ్ అధికారులు, ఉద్యోగులు మాజీ ఉద్యోగుల మొబైల్ ద్వారా స్వయంగా సర్టిఫికేట్ సమర్పించడంలో సహాయం చేశారు. కొత్తగూడెం ఏరియాలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా సిఎంపిఎఫ్ పెన్షనర్లు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు పాల్గొని తమ లైఫ్ సర్టిఫికేట్ డిజిటలైజేషన్ లను విజయవంతంగా అప్డేట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ తో పాటు సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్.1 వంశీధర్ కుటుంబ, రీజనల్ కమిషనర్.2 ఎం. కనకమ్మ, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి వైస్ ప్రెసిడెంట్ కే రాములు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ ఓ టు జిఎం ఎం గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి, డివైపిఎం జి. హరీష్, సీనియర్ పిఓ మజ్జి.మురళి, కొత్తగూడెం ఏరియాలోని అన్నీ గనుల / డిపార్ట్మెంటల్ సంక్షేమ అధికారులు సంబంధిత సిబ్బంది, కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మాజీ సింగరేణి ఉద్యోగులు, సిఎంపిఎఫ్ అధికారులు -సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం నుంచి ఉద్యాన పంటల రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

-రైతులకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై అవగాహన

ఆత్మకూరు, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):

ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఉద్యాన పంటలను కాపాడుకునేందుకు రైతులు ముందస్తు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. కమలాకర్ రెడ్డి సూచించారు. గురువారం పరకాల డివిజన్ ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం అగ్రహంపహాడ్ గ్రామంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఉద్యాన పంటలకు నీటి ఎద్దడి ఏర్పడే



అవకాశం ఉందన్నారు. డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, సేంద్రియ ఎరువుల వినియోగం, భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల యాజమాన్యాన్ని పాటించాలని సూచించారు. జేవీఆర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఏ. ప్రశాంత్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు, వర్షాల లోటు వల్ల పంటల పెరుగుదల, పూత, పిందె, కాయల అభివృద్ధిపై ప్రభావం పడుతుందని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతులతో పంటలను సంరక్షించుకోవాలని సూచించారు. అనంతరం అధికారులు రైతులతో కలిసి ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించి, అంతర పంటలుగా సాగు చేస్తున్న లిల్లీ పూలు, అరటి పంటల యాజమాన్య పద్ధతులపై సూచనలు చేశారు. అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అక్కంపేట సర్పంచ్ ముద్దం సాంబయ్య, అగ్రహంపహాడ్ సర్పంచ్ గంగుల మహేందర్, సీతారాంపూర్ సర్పంచ్ పెండ్లి రాజు, ఏఈఓ ప్రవళిక, హెచ్‌ఈఓ దేవేందర్, ఆయిల్‌పామ్ ఏరియా మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పుటాన్ దొడ్డి పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా బోయ మధు నాయుడు, వైస్ చైర్మన్‌గా శ్యాంసుందర్ రావు ప్రమాణ స్వీకారం

(తెలంగాణపత్రిక)05/11/26జోగులాంబ గద్వాల జిల్లాప్రతినిధి)

రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ ఎర్రవల్లి మండలంలోని పుటాన్ దొడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా బోయ మధు నాయుడు, వైస్ చైర్మన్‌గా శ్యాంసుందర్ రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలంపూర్ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ మాట్లాడుతూ...

సహకార సంఘాలు రైతులకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సహకారంతో వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడాలని నూతన చైర్మన్ బోయ





మధు నాయుడు, వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రావులకు సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తమ బాధ్యతలను సమంజసంగా నిర్వహిస్తూ రైతుల సంక్షేమం, అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీను, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, గద్వాల మున్సిపల్ వైస్ చైర్మన్ గండిపేట శంకర్, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షులు ఎనుముల నాగరాజు, భాస్కర్ రెడ్డి, నల్లారెడ్డి, మద్దిలేటి, జోగుల రవి, సిరాజ్, జాన్, ఆదాము, వెంకటేష్, ఉమాపతి నాయుడు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

గ్రామ సామాజిక సేవలకు రూ.లక్ష విరాళం

-చైతన్య రథం, వైకుంఠ రథం నిర్వహణకు తోట రఘు ఆర్థిక సహాయం

ఆత్మకూరు, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు గ్రామ ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవల నిర్వహణకు గ్రామానికి చెందిన తోట రఘు తన ఉదారతను చాటుకున్నారు. తన తండ్రి కీర్తిశేషులు తోట మల్లయ్య జ్ఞాపకార్థం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్య రథం, వైకుంఠ రథం సేవల నిర్వహణ, అభివృద్ధి కోసం రూ.లక్ష ఆర్థిక విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని స్థానిక సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమం, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజాహిత కార్యక్రమాలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. చైతన్య రథం, వైకుంఠ రథం సేవలు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, సామాజిక సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధతో విరాళం అందించిన తోట రఘుకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అందించిన సహాయం గ్రామ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

బలంపేట విద్యార్థినికి లయన్స్ చొరవతో 40 వేల ఆర్థిక సాయం

-ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల ఉన్నత చదువులకు అడ్డంకి కాకూడదు

-డాక్టర్ మురళీకృష్ణ

ఖమ్మం ప్రతినిధి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)



తల్లాడ మండల పరిధిలోని బేలంపేట గ్రామానికి చెందిన విద్యార్థిని ఉమారేణుకాకి వైరా, తల్లాడ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా 40 వేల ఆర్థిక సాయం సేకరించి అందించారు. తల్లాడ లయన్స్ క్లబ్ సభ్యుల విజ్ఞప్తి మేరకు పూర్వ ఖమ్మం జిల్లా లయన్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చొరవతో 40,000 దాతల నుంచి సేకరించి గురువారం విద్యార్థినికి సమకూర్చారు. వైరాకి చెందిన కీర్తిశేషులు లయన్ సభ్యులు పుతంబాక కృష్ణమూర్తి 9వ వర్ధంతి సంద ర్భంగా ఆయన సతీమణి ఇందిరారాణి 20,000 విరాళం అందించారు. తల్లాడకు చెందిన లయన్ కర్నాటి లక్ష్మారెడ్డి సహకారంతో ఇంద్రారెడ్డి 20000 సాయం ఇచ్చారు. పైన తెలిపిన మొత్తం విద్యార్థినికి అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల ఉన్నత చదువులకు అడ్డంకి కాకూడదని అన్నారు. విద్యాదానమే గొప్ప సేవ అని పేర్కొన్నారు. దాతలు ఇంద్రారెడ్డి, ఇందిరా రాణి లను లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో లయన్ లగడ పాటి ప్రభాకర్, ఉండు శ్యాంబాబు, పెనుగొండ ఉపేందర్రావు, సంతోష్, నాగేశ్వరరావు, సీత, అనసూ యమ్మ, చట్ట నరసింహారావు, కటిక వెంకటేశ్వర్లు, శీలమ్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వరద విపత్తుపై అధికారుల పనితీరుకు అభినందనలు

- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం ప్రతినిధి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)



వరద ముంపు నష్టాలపై ఉమ్మడి ఖమ్మం జిల్లాల కలెక్టర్లు, సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలతో కలిసి అధికారులతో గురువారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాలు, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలో సంభవించిన వరదలు, వాటి నష్టాలపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. రాత్రి సమయంలో ముంపు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన మత్స్యకారులను రక్షించడానికి వెళ్లిన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి ముంపుకి గురైన వారి ప్రాణాలను రక్షించారన్నారు. బోట్లు బోల్తా పడినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగినప్పటికీ, రాత్రి నుంచి ఉదయం వరకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా అందరినీ సురక్షితంగా కాపాడటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రాత్రి రెండు పర్యాయాలు ప్రత్యేకంగా మాట్లాడి, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై వెంటనే స్పందించాలని ఆదేశించారన్నారు. కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ పర్యవేక్షించడం వలన పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. 2023 డిసెంబర్‌లో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత, 2024 ఆగస్టు చివరిలో మున్నేరు వాగు ఊహించని రీతిలో సుమారు 76-77 అడుగుల ఎత్తుతో ప్రవహించినప్పుడు భారీ నష్టం వాటిల్లిందని, అప్పట్లో ఎస్డీఆర్ఎఫ్ దగ్గర తగిన పరికరాలు లేకపోవడాన్ని గమనించిన ముఖ్యమంత్రి, మంత్రులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ విపత్తు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. విపత్తు సంభవించిన వెంటనే కేవలం 30 నిమిషాల వ్యవధిలోనే రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగాయని తెలిపారు. నీళ్లలో ఇరుక్కుపోయిన వారిని సెల్‌ఫోన్ల ఆధారంగా గుర్తించి, టెక్నాలజీని, మ్యాన్‌పవర్‌ను సద్వినియోగం చేస్తూ సింగిల్ ప్రాణహాని జరగకుండా రక్షించడం జరిగిందన్నారు. రాత్రింబవళ్ళు నిద్రలేకుండా కష్టపడి పనిచేసిన ప్రతి అధికారిని, సిబ్బందిని మంత్రి అభినందించారు. గత 36 గంటలుగా నిరంతరం శ్రమించి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విపత్తు నిర్వహణలో కష్టపడిన ఎస్డిఆర్ఎఫ్ సిబ్బందిని మంత్రి అభినందించారు. సిబ్బందిలో ఎవరికైనా ఇళ్లు లేని పక్షంలో, వారికి ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడతామని, అర్హులైన వారి జాబితాను పంపాలని కలెక్టర్లను ఆదేశించారు సమీక్షలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, జిల్లాలో సంభవించిన ఆకస్మిక వరద పరిస్థితులలో సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్ద చిక్కుకున్న మత్స్యకారులను అధికార యంత్రాంగం, ఎస్డీఆర్ఎఫ్ బృందాల అప్రమత్తతతో పూర్తిగా రక్షించడం జరిగిందన్నారు. చెరువు నీటి మట్టం, ప్రవాహ ఉధృతీ సమయంలో సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో 8 మంది మత్స్యకారులు తెప్ప బోటును వేసుకుని చెరువులోకి వెళ్లడం జరిగిందని, వరద ఉధృతి పెరగడంతో వారు అక్కడే ఇరుక్కుపోవడం జరిగిందని తెలిపారు. అధికారులు స్పందించి, తక్షణ సహాయక చర్యల కోసం అందరినీ సమాయత్తం చేశామన్నారు. అప్పటికే భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్డీఆర్ఎఫ్ బృందాన్ని ఇక్కడికి తక్షణమే రప్పించగా, వారు కేవలం 25 నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారన్నారు. మొదటి బోటు ద్వారా వెళ్లి, ఈత రాని ముగ్గురు మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చారున్నారు. తర్వాత రెండవ బోటు సహాయంతో మిగతా వారిని రక్షించడానికి వెళ్లిన సమయంలో, వరద ప్రవాహం మరింత పెరగడంతో రెండు బోట్లు బ్యాలెన్స్ కోల్పోయి ఎస్డీఆర్ఎఫ్ బృందం కూడా నీటిలో పడిపోవడం జరిగిందని తెలిపారు అయినప్పటికీ బృందం తేలుకొని మత్స్యకారులను కాపాడారు. ముల్కలపల్లి సమీపంలో ఐటీడీఏ వైపు వెళ్తుండగా వరదలో చిక్కుకుని, చెట్టుపై తలదాచుకున్న 40 సంవత్సరాల మహిళను ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించాయన్నారు భారీ వర్షాల కారణంగా వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లిందని, అలాగే పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్నాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో పూర్తిస్థాయి క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి, రాబోయే రెండు రోజుల్లో కచ్చితమైన నష్ట పరిహార నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు వరద ముప్పును ముందే అంచనా వేసి, ములకలపల్లి పోలీస్ స్టేషన్, దమ్మపేట, అశ్వారావుపేటలలో ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను ముందుగానే స్టాండ్‌బై ఉంచడం జరిగిందన్నారు. ఈ సమయంలో రెవెన్యూ, పోలీస్, ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్, అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో రేయింబవళ్లు శ్రమించడం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రశాంతంగా రెస్క్యూ ఆపరేషన్లు ముగిసాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఖమ్మం జిల్లా యంత్రాంగం చేపట్టిన పకడ్బందీ చర్యల వల్ల ప్రజల ప్రాణాలు పూర్తిగా కాపాడబడ్డాయన్నారు.సమీక్షలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, అకస్మాత్తుగా ఎదురైన విపత్తును సమన్వయంతో, సాహసంతో ఎదుర్కొని అందరినీ రక్షించారాని, అధికారులు, సహాయక బృందాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ సమీక్షా సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఉమ్మడి జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

జిల్లాలోని ప్రధాన రహదారుల పై రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలి

(తెలంగాణ పత్రిక)05/11/26జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి



భవిష్యత్తు కు సవాలు విసురుతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్ నేరాలను నియాంత్రించడం తో పాటు ప్రజలను చైతన్యం చెయ్యాలి.చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత వేగవంతం చేయాలి. మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. శ్రీ టి శ్రీనివాసరావు, ఐపియస్. జిల్లా లో ప్రధాన రహదారుల పై రోడ్డు ప్రమాదాలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాల పై కఠినంగా వ్యవహారించాలని మరియు భవిష్యత్తు కు సవాలు విసురుతున్న డ్రగ్స్, సైబర్ నేరాలను నియాంత్రించడం తో పాటు ప్రజలను చైతన్యం చెయ్యాలని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశం హల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులు, దర్యాప్తులో నాణ్యత, నేరాల నియంత్రణ అంశాలపై ఎస్పీ గారు సమీక్షించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేస్తూ జిల్లా లో ప్రధాన రహదారుల పై రోడ్డు ప్రమాదాలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అందుకు జాతీయ రహదారి పై పనులు జరుగుతున్న ప్రదేశాలలో రోడ్డు ఆథారిటీ వాళ్ళతో సమన్వయశీ చేసుకొని రెడ్ బ్లింకర్స్ లైట్స్ ఏర్పాటు చెయ్యాలని, అవసరమైన చోట డివైడర్స్, రెడియం స్టిక్కరింగ్ వేయించాలని అన్నారు, జిల్లా లో జాతీయ రహదారుల వెంబడి ఎలాంటి బెల్ట్ షాప్స్ లేకుండా చూడాలని, ట్రాఫిక్ నియమాల పై కఠినంగా వ్యవహారించాలని హెచ్చరించారు. రెగ్యులర్ గా చేసే ట్రాఫిక్, స్పెషల్ డ్రైవ్ లను అలాగే కొనసాగించాలని ఇల్లీగల్ ఆక్టివిటీస్ ను ముందస్తుగా గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తు కు సవాలు విసురుతున్న డ్రగ్స్, సైబర్ నేరాలను నియాంత్రించడం తో పాటు ప్రజలను మరింత చైతన్యం చెయ్యాలని అన్నారు. షీ టీం ల పని తీరు మెరుగుపడాలని, నర్సింగ్, మెడికల్ కళాశాల లో షీ టీం నిఘా పెంచాలని, విద్యార్థులకు షీ టీం పై అవగాహన పెంచాలని ఆదేశించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. సి.సి.టి.ఎన్.ఎస్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చెయ్యాలని, రాబోయే జాతరాలకు జనం క్రౌడ్ ను ముందస్తుగా గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. బీట్, నైట్ పెట్రోలింగ్ ను ఎఫెక్టీవ్ గా అమలు చెయ్యాలని అధికారులను ఆదేశించారు .ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీ కె. శంకర్ , డీఎస్పీ మొగిలయ్య, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి. శ్రీను, వి. ప్రదీప్ కుమార్, శంకర్, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ టాటా బాబు, అలాగే అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాప్యంతో వల్లపు రామస్వామి మృతి

-నివాళులర్పించిన సర్పంచ్ పారిజాత సురేష్, ఉపసర్పంచ్ వినోద్



పెద్దవంగర, నవంబర్ 5:(తెలంగాణ పత్రిక) ప్రతినిధి ఎరుకల సమ్మయ్య గౌడ్



పెద్దవంగర గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యురాలు వల్లపు సబితా కుమార్ తండ్రి వల్లపు రామస్వామి (75) గురువారం తెల్లవారుజామున వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్, ఉపసర్పంచ్ అనపురం వినోద్ రామస్వామి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు నరేష్, మండల మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, వల్లపు రామస్వామి కుమార్, వల్లపు యాకయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్

-విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులకు అవగాహన



తానూర్: 05నవంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, క్రమశిక్షణపై ఉపాధ్యాయులు తల్లిదం డ్రులకు వివరించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందిం చేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువులో ఎదురవుతున్న సమస్యలను తల్లిదండ్రులతో చర్చించి, వాటి పరిష్కారానికి తీసుకో వాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. పిల్లలు ప్రతిరోజూ పాఠశా లకు హాజరయ్యేలా చూడాలని, ఇంటి వద్ద చదువుకునేలా ప్రోత్స హించాలని ఉపాధ్యా యులు కోరారు. కార్యక్రమంలో ఆయ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ,పాల్గొన్నారు.

కూరగాయాల సంతను సందర్శించిన రబీంద్ర పాఠశాల విద్యార్థులు



ముధోల్: 05నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని రబీంద్ర ప్లే స్కూల్ విద్యార్థులు కూరగాయల సంతను క్షేత్రస్థాయిలో గురువారం సందర్శిం చారు. ఈ సందర్భంగా కూరగాయల సంతను పర్యటించి వివిధ రకాల కూరగాయాలు, ధరలు, కొనుగోలు అమ్మకాల విధానాల గురించి వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. సంతలో ధరల తేడాలు, తూకం కొలతలు తెలుసుకున్నారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశా లతో పాటు నిత్యజీవితంలో ఉపయోగపడే విషయాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని.. జూట్ బ్యాగ్ లు వాడాలని కూరగాయల సంతలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రబీంద్ర పాఠ శాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్

-విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులకు అవగాహన



తానూర్:05నవంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, క్రమశిక్షణపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువులో ఎదుర వుతున్న సమస్యలను తల్లిదండ్రులతో చర్చించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. పిల్లలు ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, ఇంటి వద్ద చదువుకునేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులు కోరారు. కార్యక్రమంలో ఆయ పాఠ శాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ,పాల్గొన్నారు.

సరిహద్దుల వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్




రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 05:

వీర్నపల్లి భూముల రీ సర్వే లో భాగంగా క్షేత్రస్థాయిలో సరిహద్దుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామ పరిధిలోని జవహర్ లాల్ తండాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ గురువారం రెవెన్యూ, అటవీ, సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. గ్రామంలోని పట్టా, అటవీ భూముల సరిహద్దుల వివరాలు పకడ్బందీగా సేకరించి, పారదర్శకంగా నమోదు చేయాలని, ఆ వివరాల గురించి రైతులకు, పట్టాదారులకు తెలియజేసి అవగాహన కల్పించాలని సూచించారు. భూముల హద్దులు, సర్వే నంబర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పరిశీలనలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే రామారావు పటేల్



ముధోల్:05నవంబర్(తెలంగాణ పత్రిక)

వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం ముధోల్ మం డలంలోని వడ్తాల్ గ్రామంలో ఏర్పా టు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..రైతులు పండించిన వరి ధాన్యం విక్రయించేందుకు ఇబ్బందు లు పడకుండా ఉండేందుకు ప్రభు త్వం గ్రామ గ్రామాన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్ కు రూ.24 61, బీ గ్రేడ్ కు రూ.2441 మద్దతు ధరను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు.7 సన్న రకాలకు అదనం గా రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు దళా రులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. అదేవిధంగా గ్రామపం చాయతీ భవ నం, మహిళ సమైక్య భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించి ప నులను వేగవంతంగా త్వరతగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కల్లెడ కిష్టయ్య, స్థానిక సర్పంచ్ రమేష్, నాయకులు నర్సాగౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

భూముల సర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తిచేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 05 నవంబర్





భూముల సర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ అధికారి ఏ.డి కిషన్ ఆధ్వర్యంలో భూముల రీ సర్వే ప్రక్రియపై లైసెన్స్ సర్వేయర్లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ పలు కీలక సూచనలు చేశారు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను ఎలాంటి అవినీతికి తావులేకుండా, అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని లైసెన్స్ సర్వేయర్లను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సర్వే మరియు హద్దుల గుర్తింపు (ఖీ-ూఅఅవ) దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, భూముల రీ-సర్వేలో అలసత్వం చూపినా లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్వే ప్రక్రియలో ఆధునిక సాంకేతిక పరికరాలైన డీజీపీఎస్ రోవర్లు మరియు టోటల్ స్టేషన్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. సర్వే పేరుతో రైతులను, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని, నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన సేవా రుసుములను మాత్రమే వసూలు చేయాలని స్పష్టం చేశారు. తహసీల్దార్లు, మండల సర్వేయర్లు మరియు లైసెన్స్ సర్వేయర్లు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల సర్వేయర్లు మరియు జిల్లా పరిధిలోని లైసెన్స్ సర్వేయర్లు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో రబీలో వరికి బదులుగా ప్రత్యామ్నయ పంటల సాగు

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 05 నవంబర్



ఎల్‌నినో ప్రభావంతో రబీలో వరికి బదులుగా ప్రత్యామ్నయ పంటల సాగు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రబీ సాగులో రైతులు ఎదుర్కొనే పరిస్థితులు, నీటి కొరత వల్ల కలిగే నష్టాలను కలెక్టర్ గురువారం ఒక ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు రైతులతో వ్యవసాయ బోర్లు, ఇతర సాగునీటి వనరుల పరిస్థితిని వివరిస్తూ పంటల ఎంపిక, ప్రత్యామ్నయ సాగు విధానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటును దృష్టిలో ఉంచుకుని రైతులు రబీ సీజన్‌లో పంటల సాగు విషయంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల లభ్యతను అంచనా వేసుకున్న తర్వాతే పంటల సాగు చేపట్టాలని, వరికి బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. విద్యుత్ సరఫరా అందుబాటులో ఉన్నప్పటికీ భూ గర్భ జలాలు తగ్గి బోర్లలో ఆశించిన స్థాయిలో నీరు లభించడం లేదని, ఇలాంటి పరిస్థితుల్లో నీటి లభ్యతను అంచనా వేయకుండా వరి సాగు చేపడితే నీటి కొరత ఏర్పడి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నయ పంటలు, స్వల్పకాలిక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటల ఎంపికపై రైతులకు అందిస్తున్న సూచనలు పాటించాలని సూచించారు. వ్యవసాయ, నీటిపారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలన్నారు. సరైన సమయంలో పంటల సాగును ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు పెట్టుబడి నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. రైతులు పంట పొలాల్లో ఫామ్ పాండ్స్, పర్యూలేషన్ ట్యాంకులు ఏర్పాటు చూసుకోవాలి స్పష్టంచేశారు.

ఈ-హెచ్ఆర్ఎంఎస్ విధానాన్ని అన్ని శాఖల్లో సమర్థవంతంగా అమలు చెయ్యాలి

-అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 05 నవంబర్





ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఈ-హెచ్ఆర్ఎంఎస్ విధానాన్ని అన్ని శాఖల్లో సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు రికార్డులు, వ్యక్తిగత వివరాలు, సేవా సంబంధిత కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఈ-హెచ్ఆర్ఎంఎస్ విధానంపై గురువారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ సంచాలకులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ప్రస్తుతం అమలులో ఉన్న హెచ్ఆర్ఎంఎస్ విధానం స్థానంలో ప్రవేశపెడుతున్న నూతన ఈ-హెచ్ఆర్ఎంఎస్ విధానానికి మార్పు, సాఫ్ట్‌వేర్‌లో ఉద్యోగుల వ్యక్తిగత, సర్వీసు వివరాల నమోదు, వివిధ పరిపాలనా ప్రక్రియలు, సాఫ్ట్‌వేర్ వినియోగ విధానం, అందుబాటులో ఉండే సదుపాయాలపై అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణా కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఈ-హెచ్ఆర్ఎంఎస్ విధానాన్ని అన్ని శాఖల్లో సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. నూతన విధానం ద్వారా ఉద్యోగుల సర్వీసు సంబంధిత కార్యకలాపాలను వేగవంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఖజానా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ కుమార్, నాయకత్వం వహించి, నూతన విధానం అమలుకు సంబంధించిన అంశాలను వివరించారు. శిక్షణ కార్యక్రమంలో మెదక్ జిల్లా ట్రెజరీ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ కుమార్ , ఏ.టీ.వో కార్తీక్, ఎస్ టి ఓ లు నర్సాపూర్ టి శ్రీనివాస్, రామాయంపేట నాగరాణి, తూప్రాన్ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు (డీడీఓలు), వారి కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.


పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

-భద్రత, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)





రానున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాసరతో పాటు జిల్లాలోని పుష్కర ప్రాంతాల్లో భక్తులు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు ఆచరించేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృతంగా పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, స్పష్టమైన ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ల వద్ద నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టడంతో పాటు, భక్తులకు మార్గనిర్దేశం చేసేందుకు అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులతో పాటు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి కూడా అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. పుష్కర ప్రాంతాల్లో అవసరమైన అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ ఈఈలు సందీప్, సుభాష్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలి

-ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలగకుండా చూడాలి:

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలాల వారీగా చేయూత పింఛను దరఖాస్తుల పరిశీలన వివరాలను సమీక్షించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రణాళికాబద్ధంగా నీటి సరఫరా జరగాలని, ఎక్కడా నీటి సమస్య రాకూడదని స్పష్టం చేశారు.



జిల్లాలోని బోరుబావుల సమాచారాన్ని సేకరించాలని సూచించారు. జిల్లాలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లుఅందేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు మంజూరైన ఇళ్లు, పూర్తయినవి, నిర్మాణంలో ఉన్న ఇళ్ల వివరాలను ఈ సందర్భంగా సమీక్షించారు. అనంతరం విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పీఎం శ్రీ పాఠశాలల నిర్వహణపై సమీక్షించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని



సౌకర్యాలు కల్పించాలని, వారి సామర్థ్యాల పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకెళ్లాలని, జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, సందీప్, అనిల్, డిఈఓ భోజన్న, హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక

నవంబర్ 05:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ వీటీఏడీఏ ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి.ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు. జిల్లా



కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా ప్రతి పనికి సంబంధించి కూలీల సంఖ్య పెంచాలని, పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ అధికారులు అభివృద్ధి పనులను పరిశీలిస్తూ.. వేగంగా పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. రాజన్న ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్డు



నిర్మాణ పనులను పరిశీలించి.. మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. పరిశీలనలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు స్వయం ఉపాధి శిక్షణ అందించేలా చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)

గ్రామీణ నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం (ఆర్ఎస్ఈటీఐ) ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామ సమీపంలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, భవన సదుపాయాలు, ఖాళీ స్థలాలు, శిక్షణ తరగతుల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులను పరిశీలించారు. కేంద్రం ఏర్పాటుకు కల్పించాల్సిన సదుపాయాలపై అధికారులతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంపొందించి, వారికి స్వయం ఉపాధి మార్గాలను చూపడమే ఆర్ఎస్ఈటీఐ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువత శిక్షణను సద్వినియోగం చేసుకుని సొంతంగా ఉపాధి పొందేలా నాణ్యమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణకు వచ్చే వారికి అవసరమైన అన్ని



మౌలిక సదుపాయాలు కల్పించాలని, కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, మహిళా శిశు వికాస కేంద్ర మేనేజర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బేతుపల్లి చెరువు వద్ద సహాయక బృందాలకు మంత్రి అభినందనలు



-దమ్మపేట మండలంలో తుఫాన్ నష్టాలను పరిశీలించిన మంత్రి పొంగులేటి,

ఎమ్మెల్యే జారె,

-బాధితులకు అండగా ఉంటాం.. రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి

దమ్మపేట తెలంగాణ పత్రిక నవంబర్ 5

వరదలో చిక్కుకున్న 11 మంది పోలీసులను కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాల సేవలకు ప్రశంసలు దమ్మపేట: మురసు తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఫుమయి దయానంద్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు.



ముందుగా సత్తుపల్లి నియోజకవర్గంలోని బేతుపల్లి చెరువు వద్దకు చేరుకున్న మంత్రి, ఎమ్మెల్యేలు వరదలో చిక్కుకున్న జాలర్లను రక్షించేందుకు వెళ్లిన రాష్ట్ర విపత్తు స్పందన దళం పడవలు ప్రమాదానికి గురైన ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రమాద సమయంలో సహాయక చర్యలు చేపట్టి 11 మంది పోలీసులను సురక్షితంగా కాపాడిన జాతీయ విపత్తు స్పందన దళం బృందాలను మంత్రి, ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విపత్తు స్పందన దళం సిబ్బందిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలో మురసు తుఫాన్ ప్రభావంతో



దెబ్బతిన్న చెరువులు, వాగులు, రహదారులు, పంట పొలాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని అధికారులను అడిగి తెలుసుకుని సమీక్షించారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, దెబ్బతిన్న రహదారులు, చెరువులు, ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పంట నష్టంపై సమగ్రంగా అంచనా వేసి బాధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈవీఎం వి వి ప్యాట్ గోదామును తనిఖీ చేసిన :శ్రీనివాస్ రెడ్డి



కరీంనగర్ జిల్లా నవంబర్ 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం వివి ప్యాట్ గోదామును గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు యంత్రాలను బద్రపరచిన గదులను పరిశీలించి భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షణ వ్యవస్థ సిబ్బంది విధుల నిర్వహణ తీరును సమీక్షించారు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం గోదాములను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నామని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

మైసిగండి మైసమ్మఅమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్ అనిల్ వార్డు సభ్యులు శ్రీనివాస్ నాయక్

కల్వకుర్తి నవంబర్ 5 తెలంగాణ పత్రిక



కడ్తాల్ మండలం ప్రసిద్ధ క్షేత్రమైన మైసిగండి అమ్మవారిని సర్పంచ్ అనిల్, వార్డు సభ్యులు శ్రీనివాస్, చిరంజీవి, రమేష్, మున్నా, దీప్ల, శంకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు. గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని, సమయానికి సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ వారు అమ్మవారిని వేడుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

జిల్లాలో 12 నుంచి చెకుముకి సైన్స్ పోటీలు: డిఈవో తిరుపతిరావు

కరీంనగర్ జిల్లా నవంబర్ 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కరీంనగర్ జిల్లాలో ఈనెల 12వ తేదీన పాఠశాల స్థాయిలో 21వ తేదీన మండల స్థాయిలోనూ 28 వతేదీన జిల్లాస్థాయి లోను చెకుముకి సైన్స్ పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు దేవేందర్ తెలిపారు గురువారం కరీంనగర్లో చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ను డిఇఓ తిరుపతిరావు ఆవిష్కరించారు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం సృజనాత్మకత పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు దేవేందర్ పేర్కొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రుల ఔషధాల నిల్వకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)





ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన ఔషధాలను వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) భవనంలో నిల్వ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని టగుల్జార్ మార్కెట్ ఏరియాఊ వైద్య విధాన పరిషత్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వైద్య కళాశాల అనాటమీ విభాగంలో నిల్వ ఉంచిన ఔషధాలను అవసరాలకు అనుగుణంగా టీవీవీపీ భవనానికి తరలించాలని సూచించారు. ఔషధాల అవసరం, ప్రాధాన్యత ఆధారంగా క్రమబద్ధంగా నిల్వ చేయాలని, వాటి సరఫరా, నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఔషధాలు పాడవకుండా సురక్షితమైన ప్రదేశంలో భద్రపరచాలని, నిల్వ కేంద్రానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డీసీహెచ్ఎస్ కాశీనాథ్, అధికారులు సౌమ్య, వంశీ మాధవ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

భూ భారతి భూముల రీసర్వే పై అవగాహన సదస్సు



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 5.

కోటగిరి మండల పరిధిలోని లింగాపూర్, బర్దిపూర్ గ్రామాల్లో భూ భారతి భూముల రి సర్వే చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు రైతులకు భూ భారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరించారు. భూ రికార్డుల నిర్వహణ, పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పుల సవరణ, భూముల హక్కులు,వారసత్వ భూముల బదిలీ, భూ సమస్యల పరిష్కార విధానాలపై అవగాహన కల్పించారు.రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి,చట్టం ద్వారా కల్పించిన అవకా శాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శారద రాజప్ప పటేల్ అధికారులు కోటగిరి తహసిల్దార్ గంగాధర్ మండల వ్యవసాయ అధికారి రాజు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జగన్నాథ్ శశి కుమార్ సర్వే శ్రీనివాస్ రాథోడ్ గ్రామ పాలన అధికారి విట్టల్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అప్పలాయ చెరువు సర్పంచ్ సత్యం మృతి

-బ్రెయిన్ స్ట్రోక్ తో కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న సత్యం
-సత్యం మృతి బీ ఆర్ ఎస్ పార్టీకి, గ్రామానికి తీరని లోటు
-గ్రామ అభివృద్ధికి నిరంతరం పరితపించిన నాయకుడు
-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సంతాపం

నంగునూరు, నవంబరు 5(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అప్పలాయ చెరువు గ్రామ సర్పంచ్ పెద్దమ్మల సత్యం ముదిరాజ్ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన సత్యం కొన్ని రోజులుగా వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నారు. నిరంతరం గ్రామాభివృద్ధి కోసం పరితపించిన సత్యం మృతి చెందడం పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. పెద్దమ్మల సత్యం ముదిరాజ్ నిత్యం గ్రామ అభివృద్ధి కోసం పరితపించే వ్యక్తి అని కొనియాడారు. ప్రజా సేవనే లక్ష్యంగా చేసుకుని గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి పట్ల ఆయనకున్న అంకిత భావం, ప్రజలతో ఆయనకున్న అనుబంధం అభినందనీయమన్నారు. సర్పంచ్‌గా గ్రామ ప్రజలకు సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందిన సత్యం ముదిరాజ్ మృతి తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణం పార్టీకి, అప్పలాయ చెరువు గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సత్యం కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. సత్యం ముదిరాజ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.

జడ్పీహెచ్ఎస్ బాలికలులో తల్లి దండ్రులు ఉపాధ్యాయుల సమావేశం



ధర్మసాగర్, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):

ధర్మసాగర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ అధ్యక తన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం) నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు వివరించి, విద్యార్థుల చదువుపై పలు సూచనలు చేశారు.పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున వారు తప్పనిసరిగా హాజరయ్యేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ కు సప్తగిరి కాలనీ పాఠశాల విద్యార్థులు

- రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు.

కరీంనగర్ నవంబర్ 5 తెలంగాణ పత్రిక





జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇరువురు ఎంపిక య్యారు. ఖమ్మంలో ఈ నెల మూడు నాలుగు ఐదు తేదీలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య అండర్ 17 బాలికల అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న సప్తగిరి కాలనీ పాఠశాల విద్యార్థులు ఎండి సమీరా, ఎండి అస్మిన్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అస్మిన్ 1500 మీటర్లు, 400 మీటర్లు ఆర్డిల్స్ లో బంగారు పతకం సాధించగా, సమీరా 800 మీటర్లు పరుగులో బంగారు పతకం, 400 మీటర్ల హర్డిల్స్ లో రజత పతకం సాధించింది. వీరు ఈనెల 12 నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని శివపురిలో జరగనున్న 70వ జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించి ఉన్నారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అంతటి శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఈ క్రీడాకారులను జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎల్ బన్సీలాల్ , అథ్లెటిక్స్ కోచ్ పవన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముల్కూరి రాజేందర్, ఉపాధ్యాయ బృందం గీత, అన్నపూర్ణ, శ్రీనివాస్, శంకరయ్య, అపోలిన, తిరుపతి, రవీందర్, ప్రసాద్, సమ్మయ్య, పద్మజ, రామారావు, షబానా, మమత, స్వర్ణలత, ఉమ్లా, తదితరులు అభినందించారు.

సర్పంచ్ పెద్దమ్మల సత్యం ముదిరాజ్ మృతికి వంగ రాజేశ్వర్ రెడ్డి సంతాపం

-ప్రజా సేవకుడి మరణం గ్రామానికి తీరని లోటు
-అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

నంగునూరు, నవంబర్ 5(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అప్పలాయ చెరువు గ్రామ సర్పంచ్ పెద్దమ్మల సత్యం ముదిరాజ్ మృతి పట్ల వంగ రాజేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణవార్త తెలుసుకున్న వెంటనే అప్పలాయ చెరువులోని వారి నివాసానికి చేరుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి, అంతిమ యాత్రలో పాల్గొని సత్యం ముదిరాజ్ పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం పాడే మోసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్‌గా పెద్దమ్మల సత్యం ముదిరాజ్ ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని గ్రామస్తులు ఎప్పటికీ మరువలేరన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి, గ్రామ ప్రజలకు సేవలందించిన ఆయన మరణం అప్పలాయ చెరువు గ్రామానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ఈ కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. గ్రామ సర్పంచ్‌గా ప్రజల మధ్య గుర్తింపు పొందిన పెద్దమ్మల సత్యం ముదిరాజ్ మృతి పట్ల గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

మెదక్ పట్టన, మండలంలో విస్తృతంగా పద్మా దేవేందర్‌రెడ్డి పర్యాటన







-మృతుల కుటుంబాలకు ఓదార్పు..
-అనారోగ్యంతో ఉన్నవారికి పరామర్శ...


మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 05 నవంబర్

మెదక్ మండల పార్టీ అధ్య క్షుడు అంజాగౌడ్ మనమడు శ్రీజా గౌడ్ కో అపెండిక్స్ ఆపరేషన్ తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి గురువారం మెదక్ పట్టణంలోని అంజ గౌడ్ నివాసానికి వెళ్లి శ్రీజన్ గౌడ్ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ మనోధైర్యం కల్పించారు. మెదక్ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో బియ్యం బస్తాలు దించుతుండగా ప్రమాదవశాత్తు బస్తాలు కూలి కుడి కాలుపై పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో కాలు విరగడంతో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. విషయం తెలుసుకున్న పద్మా దేవేం దర్‌రెడ్డి శాంతినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మెదక్ మండలం రాజుపల్లి గ్రామంలో మాజీ ఉపసభాపతి ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి గురువారం పర్యటించి మృతుల కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు.గ్రామ ఉప సర్పంచ్ మామ కొండి. శ్యామేలు మరణించిన విషయం తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. అలాగే వారం రోజుల క్రితం మరణించిన పుల్ల కిష్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 6 వార్డు సభ్యుడు ఆకుల.వెంకటేశం తల్లి, భార్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిగిల్ల. నారాయణ,మాజీ ఎంపీపీ కిష్టయ్య, వార్డు సభ్యులు వెంకటేశం, దుబ్బుల సత్యనారాయణ, షేంగుల శేను, నా యకులు ఎలక్షన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, జాంగిర్ భాష, రామ్‌చరణ్, పోచ య్య, శ్రీపతి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్ తహశీల్దార్ కార్యాలయానికి ఎకరం స్థలం కేటాయింపు

-మార్కెట్ యార్డులో తహశీల్దార్ కార్యాలయం.. ఏకగ్రీవంగా తీర్మానం
-మార్కెట్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ: చైర్మన్ రొండి రాజు
-మరిపెల్లి మార్కెట్ అభివృద్ధికి రూ.3.94 కోట్ల నిధులు మంజూరు
-వేములవాడ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి అభినందనీయం: చైర్మన్ రొండి రాజు

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 05:



వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సాధారణ సమావేశం చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన గురువారం మార్కెట్ కమిటీ యార్డు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కార్యదర్శి సరోజన, పాలకవర్గ డైరెక్టర్లందరూ పాల్గొని పలు కీలక అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ, తమ పాలకవర్గం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం పూర్తవుతున్న సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వేములవాడ రూరల్ మండల నూతన తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటు కోసం మార్కెట్ కమిటీ యార్డులో ఎకరం స్థలాన్ని కేటాయిస్తూ పాలకవర్గ సభ్యులు, సెక్రటరీ సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. తమకు పదవి ఇచ్చి, మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మార్కెట్ కమిటీకి స్వంత స్థలం లేని విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే స్పందించి, కలెక్టర్ ద్వారా మరిపెల్లి గ్రామంలో 12 ఎకరాల విశాలమైన స్థలాన్ని కేటాయించేలా చొరవ తీసుకు న్నారని కొనియాడారు. అంతేకాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మరిపెల్లి మార్కెట్ అభివృద్ధికై రూ. 3 కోట్ల 94 లక్షల 40 వేల భారీ నిధులను మంజూరు చేయించారాని వెల్లడిం చారు. గత మూడేళ్ల పాలనా కాలంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో నియోజకవర్గంలో అపూర్వ మైన అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. రైతుల సంక్షేమం కోసం మర్రిపెల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు 40 ఎకరాల స్థలాన్ని కేటాయిం చామని తెలిపారు. దక్షిణకాశీగా పేరుగాంచిన వేము లవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని గోశాల కొరకు కూడా మరిపెల్లిలోనే మరో 40 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. వీటితో పాటు గత పదేళ్లుగా మూలకుపడ్డ మరిపెల్లి రిజర్వాయర్ పనులను పునరుద్ధరించి, ఇప్పటికే దాదాపు 75 శాతం పనులను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని చెప్పారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సమగ్ర అభివృద్ధి కొరకు దాదాపు రూ. 250 కోట్లు మంజూరు చేయి ంచి, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పనులు యుద్ధప్రాతిపదికన వేగవంతంగా సాగేలా చూస్తున్న ఘనత పూర్తిగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కే దక్కుతుందన్నారు. గత 30 ఏళ్ల కాలంలో కొందరి దొరల పాలన తండ్రీ కొడుకుల పరిపాలనలోనే నియోజకవర్గం సాగిందని, వారు చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ మూడేళ్లలోనే చేసి చూపించారని ప్రజలు గమని స్తున్నారని వ్యాఖ్యానించారు. కింది స్థాయి నుంచి వచ్చిన బీసీ ముద్దుబిడ్డ అయిన ఎమ్మెల్యే వేముల వాడను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నడిపి స్తున్నారని కొనియాడారు. తమ రెండు సంవత్సరాల పాలనా కాలంలో ఇప్పటి వరకు పది పాలకవర్గ సమా వేశాలను విజయవం తంగా నిర్వహించుకున్నామని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశాలు మరియు మార్కెట్ విధులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో సాగేందుకు నిరంతరం సహకరించిన రైతులకు పూర్వపు సెక్రటరీలకు, ప్రస్తుత సెక్రటరీకి, మార్కెట్ సిబ్బందికి, టైపిస్టులకు మరియు సెక్యూరిటీ గార్డులందరికీ చైర్మన్ రొండి రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కి సర్వం సిద్ధం

-ఇందిరమ్మ ఇండ్ల కి-- మహాత్మా జ్యోతిరావు పూలే కాలనీ'గా నామకరణం

-నేడు మంత్రులచే 560 లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణి కి ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సమీక్ష

మిర్యాలగూడ పత్రిక//నవంబర్ 05,(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండల పరిధిలోని వెంకటాద్రిపాలెం సమీపంలో నూతనంగా నిర్మించిన 560 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నేడు రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తన క్యాంపు కార్యాలయం లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రుల రాక కు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు, ముఖ్యంగా ఇళ్లను పొందనున్న లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కాలనీలో అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర సదుపాయాలను పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఎమ్మెల్యే కోరారు. ఇందిరమ్మ ఇళ్లు – మహాత్మ జ్యోతిరావు పూలే కాలనీ గా నామకరణం : ఈ సందర్భంగా ఎమ్మెల్యే



బిఎల్ఆర్ జిల్లా కలెక్టర్ పి చంద్రశేఖర్ తో మాట్లాడి వెంకటాద్రిపాలెం సమీపంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ కాలనీ కి ' ఇందిరమ్మ ఇళ్లు – మహాత్మ జ్యోతిరావు పూలే కాలనీ 'గా నామకరణం చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.ఈ సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, ఇన్‌చార్జి డీఎస్పీ జి.రవి, మున్సిపల్ కమిషనర్ శ్రీజారెడ్డి, విద్యుత్ డి ఇ శ్రీనివాస్ చారి, తోపాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అర్హులైన వారికి అందజేయాలి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

-డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో పారదర్శకత పాటించి నిజమైన అర్హులకు న్యాయం చేయాలి ఆర్డీవో రమణారెడ్డి కి వినతిపత్రం అందజేసిన నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 5:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మున్సిపాలిటీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన 565 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో పారదర్శకత పాటించి, నిజమైన అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కోరుతూ మిర్యాలగూడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో రెడ్డి కాలని పార్టీ కార్యాలయం లో సమావేశం నిర్వహించుకొని అనంతరం ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిర్వాసితులతో ధర్నా నిర్వహించి అనంతరం మిర్యాలగూడ ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అప్పటి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కృషితో మిర్యాలగూడ మున్సిపాలిటీకి 565 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో 40ఇళ్లను భూనిర్వాసితులకు కేటాయించగా మిగిలిన ఇళ్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి, వార్డుల వారీగా సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అయితే 194 ఇళ్లకు సంబంధించి ఎంపికైన వారికి అర్హత లేదనే కారణంతో పట్టాలు ఇవ్వలేదని, ప్రస్తుతం ఎలాంటి దరఖాస్తులు స్వీకరించకుండా సమగ్ర సర్వే నిర్వహించకుండా ఇళ్ల కేటాయింపులు చేపట్టడం సరికాదన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలోని ఒక వార్డుకు





చెందిన వారికి మరొక వార్డులో ఇళ్లు కేటాయించడం, మున్సిపాలిటీ పరిధిలో నివసించని మండలాల వారికి మున్సిపాలిటీలో ఇళ్లు కేటాయించడం సమంజసం కాదని పేర్కొన్నారు. అదే విధంగా భూములు ఇళ్లు కోల్పోయిన గుమాస్తాల కాలనీ, గుబిలి కాలనీలకు ఇచ్చిన 40 ఇళ్ల హామీలో మిగిలిన ఏడుగురికి కూడా న్యాయం చేయాలని కోరారు. కావున 194 ఇళ్లకు సంబంధించి తిరిగి దరఖాస్తులు స్వీకరించి, మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో సమగ్ర సర్వే నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించాలని, వార్డుల వారీగా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో ఇళ్లను కేటాయించాలని ఆర్డీవో ని కోరినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ జోక్యాలకు, అవకతవకలకు తావులేకుండా నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి. ఇలియాస్ ఖాన్, ఎండి.మగ్దుం పాషా, పెద్ది శ్రీనివాస గౌడ్, ఎండి.మాజీద్, పద్మశెట్టి లక్ష్మి కోటేశ్వర రావు, దైద సత్యం, బంటు శ్రీనివాస్, పునాటి లక్ష్మి నారాయణ,

పాలరపు సత్యనారాయణ, జీడీర్ జాని, సాధినేని శ్రీనివాస రావు, సందేషి రజిని అంజన్ రాజు, పెండ్యాల పద్మ, కోదాటి రమా, గడ్డం దీపిక విజయ్, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్, తిరుమలగిరి వజ్రం, లావూరి అరుణ సుధాకర్, వడ్డేపల్లి శ్రీనివాస, జన్నపాల సునీత కిరణ్, యర్రమళ్ళ దినేష్, మర్రి అంజిబాబు, తీరంశెట్టి సీతా కోటేశ్వర రావు, గంగుల బిక్షం యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస యాదవ్, పశ్యా శ్రీనివాస రెడ్డి, ఎండి.షోయబ్, ఆయిల్ శ్రీను, మన్నెం శ్రీనివాస రెడ్డి, పెరుమాళ్ళ ధనమ్మ, బంటు నాగయ్య, రామావత్ భీమ్ల నాయక్, షేక్ ఖలీల్,నక్క సంధ్య, నేరెళ్ళ రవి, నేరెళ్ళ శివ,చిట్టిపోలు వెంకటేశ్వర్లు, చిమట వెంకటరాములు,భూక్యా రాంబాబు, ఆయిల వెంకన్న, ఎనుగంటి తిరుపతి నాయుడు, కంచి సత్యనారాయణ,ఈశ్వర్ చారి, గంట శ్రావణ్ రెడ్డి, పందిరి వేణు, నాగరాజు నరబోయిన, బంటు దుర్గయ్య, లోహిత్, ఖలీల్, నునే రవి, కనకయ్య,దైద వెంకటేష్, వల్లపట్ల వినోద్, షేక్ మస్తాన్, ఖలీల్,ఎక్క మనిదీప్, నర్ర ముఖేష్చౌదరి, నక్క సందీప్, ఎండీ .గయాస్, అలీం రుక్షాన, సుదీర్, చిత్రం ఉమా తదితరులు ఉన్నారు.

పల్లె వెలుగు బస్సు రాదు ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపారు

కామారెడ్డి,నవంబర్5, (తెలంగాణ జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ గాంధారి బాన్సువాడ మండలాలలో రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో ఆర్టీసీ బస్సులలో మహిళ ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిన విషయం తెలిసిందే. ఇంతవరకు బాగానే ఉన్నా విద్యార్థులకు మాత్రం కష్టాలు తీవ్రమయ్యాయి. పలు గ్రామాల్లో పల్లె వెలుగు బస్సులు సరైన సమయానికి రాకపోవడంతో పాటు గ్రామాల మీదుగా వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపడం లేదు. ప్రధానంగా విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి నుండి బాన్సువాడ వరకు సుమారు 22 బస్సు స్టేజీలు ఉన్నాయి. భూంపల్లి లింగంపల్లి. మల్లుపేట్. గుడిమెట్ మాధవపల్లి. గండివేట్ రాంపూర్ గడ్డ. గౌరారం. తిమ్మాపూర్. సర్వాపూర్ చిన్న పోతంగల్. పెద్ద పోతంగల్ . మేడిపల్లి. కృష్ణానగర్. జక్కలదని తాండ. ముందేల్లి ఎక్స్ రోడ్డు.



పల్లె వెలుగు బస్సు రాదు ఎక్స్ ప్రెస్ బస్సు ఆపరు. గాంధారి మండలంలోని ముందేల్లి ఎక్స్ రోడ్డు సర్వాపూర్ పెద్ద పోతంగల్. మాత్రమే ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపుతున్నారు దీనికి తోడు కామారెడ్డి బాన్సువాడ డిపోల నుంచి పల్లె వెలుగు బస్సులను కుదించి ఎక్స్ ప్రెస్ పెంచడంతో గ్రామాల నుంచి పట్టణానికి కళాశాలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న పల్లె వెలుగు బస్సులు సైతం సరైన సమయానికి రాకపోవడంతో వివిధ పనుల కోసం వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు బస్సులలో ప్రయాణికులు అధికంగా ఉండడంతో ఆర్టీసీ డ్రైవర్లు కొన్ని స్టేజీల వద్ద బస్సులు ఆపకుండా వెళ్ళిపోతున్నారు. అసలు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు గంటకొకటి వస్తుండడం వచ్చిన బస్సులు ఆపకుండా వెళ్లిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కొందరు ఆర్టీసీ డ్రైవర్లు బస్సును గ్రామ స్టేజి దాటి 100 మీటర్లు దూరంలో ఆపుతున్నారు చిన్నారులు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు కామారెడ్డి నుంచి బాన్సువాడ వరకు పల్లె వెలుగు బస్సులను పెంచాలని విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తూ బస్సులు ఆపకుండా వెళుతున్న డ్రైవర్లు కండక్టర్లపై చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఆమనగల్ మున్సిపాలిటీలో మానవత్వం చాటుకున్న కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న.. వైద్య సహాయం అందజేత

కల్వకుర్తి నవంబర్ 5 తెలంగాణ పత్రిక

ఆమనగల్ మున్సిపాలిటీ: పరిధిలోని 13వ వార్డుకు చెందిన సుగుణమ్మ భర్త యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని, ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు మరియు కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న మానవతా దృక్పథంతో స్పందించారు. సుగుణమ్మ గారి వైద్య నిమిత్తం వారికి ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబానికి భరోసానిచ్చారు. కష్టకాలంలో ఉన్న పేద కుటుంబానికి అండగా నిలవడం చాలా అభినందనీయమని స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రామన్న గారితో పాటు వారి మిత్రబృందం, కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న వేములవాడ పట్టణ పోలీసులు

-ప్రజా రక్షణే కాదు.. ఆపదలో ఉన్న వారికి అపన్నహస్తం అందించడం కూడా పోలీసుల బాధ్యత.



రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 05:

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఈరోజు సాయంత్రం శివ అనే వ్యక్తి అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి రోడ్డుపై కుప్పకూలిపోయాడు. అదే సమయంలో విధి నిర్వహణలో భాగంగా అక్కడ ఉన్న కానిస్టేబుళ్లు సల్మాన్, షకీల్, పంతులు నాయక్, నరేందర్, సతీష్ కుమార్, రాజ్‌కుమార్ ఈ విషయాన్ని గమనించారు.వెంటనే స్పందించిన పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా బాధితుడి వద్దకు చేరుకుని మానవతా దృక్పథంతో ప్రథమ చికిత్స అందించారు. బాధితుడికి అవసరమైన సహాయం చేస్తూ చేతులు, కాళ్లు రుద్దడంతో కొద్దిసేపటికే ఆయన స్పృహలోకి వచ్చాడు. విధి నిర్వహణలో ఉన్నప్పటికీ ఆపదలో ఉన్న వ్యక్తిని గమనించి, తక్షణమే స్పందించి మానవత్వం చాటుకున్న పోలీసు సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందించారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించిన


-సామాజిక కార్యకర్త షేక్ లతీఫ్



ఖమ్మం ప్రతినిధి నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)

వైరా మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 27మంది విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం సామాజిక కార్యకర్త షేక్ లతీఫ్ పరీక్ష ఫీజుల సాయం వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఇతరులకు సహాయ పడాలనే సేవాగుణం ఉండాలని అన్నారు. లతీఫ్ చేస్తున్న ప్రజాసేవ కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా గరికపాడు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 16 మంది విద్యార్థుల ఫీజులు సర్పంచ్ ఐలూరి నాగలక్ష్మి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. సిరిపురం, గరికపాడు ఉపాధ్యాయులు సూర్యకుమారి, రమేష్, స్కూల్ చైర్మన్లు షేక్ జాన్వి, గంగదేవుల తిరుపతమ్మ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

పాఠశాలలో వ్యాస రచన, క్విజ్ పోటీలు



పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 5.

పోతంగల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో వ్యాస రచన క్విజ్ పోటీలను విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించారు. వ్యాస రచన పోటీలలో 25 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా ,క్విజ్ పోటీలకు 20 మంది విద్యార్థులు పాల్గొని ఎగ్జామ్స్ లను రాశారు. వ్యాసరచన పోటీల నుండి ఇద్దరినీ ,క్విజ్ పోటీల నుండి ఇద్దరిని అసెంబ్లీ నియోజకవర్గం స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలు తహసిల్దార్ సందీప్ ఎంపీడీవో చందర్ ప్రధానోపాధ్యాయులు సాయిలు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీలకు శ్రీస్మిత ఎంపిక

ధర్మసాగర్, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని శ్రీస్మిత జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. హనుమకొండ జిల్లా జట్టు తరఫున రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో పాల్గొననుంది. రాష్ట్రస్థాయికి ఎంపికైన శ్రీస్మితను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, పీడీ శ్రీనాథ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

శ్రీరామ్ వెంకటేష్ ను సన్మానించిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్

కామారెడ్డి,నవంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఉమెన్ రైట్ జెనిస్ట్ ఈక్వల్ టు మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఆఫర్స్ ఎన్ హెచ్ ఆర్ ఏ సి సి సి ఐ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేశం సన్మానించిన దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్.అనంతరం శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.

ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ,నవంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఁగోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి, విధుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోదాం భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం నిఘా కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, ఆర్ అండ్ బి శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుదారులకు ఆరు నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలి

-ఎం సి పి ఐ యు కామారెడ్డి జిల్లా కార్యదర్శి జబ్బార్

కామారెడ్డి, నవంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగంగా రేషన్ తో పాటు ఆరు నిత్యవసర సరుకులు ప్రజలకు ఇవ్వాలని పార్టీ కామారె డ్డిజిల్లా కార్యదర్శి జబ్బర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భ ంగా నిర్వహించిన శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్లో నిత్యవసర ధరలు ఆకాశాన్ని వేల ప్రభుత్వం ప్రజలను ఆదుకోవాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగరెంటులను అమలు చేయాలని ఆయన అన్నారు అలాగే బియ్యం తో పాటు నిత్యవసర ధరలు పెరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని చౌక ధరల దుకాణాల్లో బియ్యంతో పాటు ఆరు రకాల సరుకులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చరించారు ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ సత్యం రాజు రాజమణి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాల నివారణకు హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించి, తగిన వైద్య సేవలు అందించాలి

-ప్రతి గర్భిణీని 12 వారాల్లోపు నమోదు చేయాలి

-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర

కామారెడ్డి, నవంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డిజిల్లాలో మాతృ మరణాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ (ఎంసీహెచ్) డాక్టర్ సుధీర సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, నమోదు, సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) సిబ్బందికి ఈ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర మాట్లాడుతూ వైద్యాధికారుల నుంచి పర్యవేక్షక సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీని గర్భధారణ జరిగిన 12 వారాల్లోపు 100 శాతం నమోదు చేయాలని, ప్రతి గర్భిణీకి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందించడంతో పాటు కనీసం తొమ్మిది వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. రక్తహీనత, గతంలో పలుమార్లు గర్భం దాల్చడం, గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, సికిల్ సెల్ రక్తహీనత తదితర సమస్యలు ఉన్న గర్భిణులను హైరిస్క్ గర్భిణులుగా గుర్తించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రసవానికి ముందుగానే తగిన ప్రణాళిక రూపొందించి, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి మాట్లాడుతూ జిల్లాలో ఒక్క మాతృ మరణం కూడా సంభవించకుండా వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. హైరిస్క్ గర్భిణులను నిరంతరం పర్యవేక్షిస్తూ, సురక్షిత ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాతృ మరణాలు లేని జిల్లాగా కామారెడ్డిని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం లో శిశు వైద్య నిపుణులు డాక్టర్ శిరీష, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సురేఖ, ఆర్మన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ సంతోషి, డాక్టర్ శర్వాణి పాల్గొని పలు వైద్యపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆప్తులకు అండగా కామారెడ్డిలో అన్నపూర్ణ సేవ రథం ప్రారంభం

-పిసిసి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, నవంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కుటుంబంలో ఆప్తులను కోల్పోయిన సమయంలో అండగా నిలిచేందుకు జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ సేవారథం ప్రారంభిస్తున్నట్లు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల తన కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్తుల అంత్యక్రియల సమయంలో ఇంటికి వచ్చే బంధుమిత్రులకు భోజన ఏర్పాట్లు చేయడం కుటుంబ సభ్యులకు అదనపు భారంగా మారకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ సేవను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ సేవ అవసరమైన కుటుంబాలు జీసీఆర్ ట్రస్టు సమాచారం అందిస్తే, అన్నపూర్ణ సేవారథం ద్వారా ఉచితంగా భోజనాన్ని వారి ఇంటి వద్దకే తీసుకువచ్చి అందించనున్నట్లు తెలిపారు. కష్ట సమయంలో కుటుంబాలకు అండగా నిలవడం, వారి ఇబ్బందులను కొంతవరకు తగ్గించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సేవను అవసరమైన ప్రతి కుటుంబం వినియోగించుకోవచ్చని, సమాచారం కోసం 9536000333 నంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ సేవా కార్యక్రమం గురించి ఇతరులకు కూడా తెలియజేసి అవసరమైన వారికి సమాచారం చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు, మొదటి వార్డు కౌన్సిలర్ గడ్డమీది మహేష్, తాటి ప్రసాద్, డీసీసీ ఉపాధ్యక్షుడు పంపరి లక్ష్మణ్, సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షుడు మెహర్ బాబాగౌడ్, మాజీ కౌన్సిలర్లు జమీల్, చింతల రవీందర్ గౌడ్, చాట్ల వంశీ, రంగ రమేష్ గౌడ్, మాధవి, శ్రీధర్ రావు, బండారి శ్రీకాంత్, అరవింద్, ఆబిద్, కామారెడ్డి మండల సేవాదళ్ అధ్యక్షులు హరీష్, వేణు, ప్రణీత్, ప్రవీణ్, యూత్ నాయకులు రాహుల్, శశి, పండు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు ప్రభుత్వ స్టూడెంట్ కిట్లు తప్పనిసరిగా అందించాలి

-వసతి గృహంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి.. అధికారులకు ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశాలు

తెలంగాణ పత్రిక -- దమ్మపేట, నవంబర్ 5





గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సౌకర్యాలు సక్రమంగా అందేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశించారు. ప్రభుత్వం సరఫరా చేసిన స్టూడెంట్ కిట్లను ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా అందించాలని, ఆహార పదార్థాలకు సంబంధించిన ఇండెంట్‌ను ఎలాంటి తప్పులు లేకుండా సకాలంలో పంపించాలని సూచించారు. గురువారం దమ్మపేట మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థుల గదులు, భోజనశాల, పడక గదులు, పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వసతి గృహ ఆవరణలో వర్షపు నీరు నిలిచిపోతుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వార్డెన్ పీవో దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా పాత భవనం కావడంతో వర్షం పడినప్పుడు గోడలకు తేమ చేరి విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివరించారు. దీనిపై స్పందించిన పీవో బి.రాహుల్ వసతి గృహ ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సమస్య, మురుగునీటి పారుదల సమస్యతో పాటు వర్షపు నీరు భవనంలోకి చేరకుండా తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని సంబంధిత ఏఈలకు సూచించారు. పాత భవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న స్టూడెంట్ కిట్లు అందాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి స్టూడెంట్ కిట్ తప్పనిసరిగా అందించాలని, ప్రతి విద్యార్థి ఆధార్ అనుసంధానంతో పాటు ముఖ గుర్తింపు విధానంలో తప్పనిసరిగా నమోదు అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులకు అవసరమైన ఆహార పదార్థాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన వివరాలతో ఇండెంట్ పంపించాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, వంకలు, చెక్‌డ్యామ్‌లు పొంగిపొర్లుతున్నందున విద్యార్థులు వాటిని చూడటానికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వార్డెన్‌ను ఆదేశించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో విద్యార్థులు బయటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీలో ఐటీడీఏ ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డీఈ బాపనయ్య, ఏఈ సుబ్బరాజు, వసతి గృహ వార్డెన్ కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన సీఎం

-పిఆర్సి తోపాటు పెండింగ్లో ఉన్న ఈ ఎల్ లు ఇచ్చేందుకు సుముఖం

-టీ ఎస్ జి ఆర్ ఈ ఏ రాష్ట్ర అధ్యక్షుడు పేరీ వెంకట్ రెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 5:(తెలంగాణ పత్రిక):-

పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సత్వర సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని టీఎస్ జిఆర్ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధన కోసం న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడేళ్లు అయిందని తక్షణమే సమస్యల సాధన కృషి చేస్తానని చెప్పడం సంతోషదాయకమన్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులకు సైతం పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశామని ఇట్టి పీఆర్సీని సకాలంలో ఇవ్వలేకపోవడం వల్ల ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నెలకు రూ.10 నుండి రూ.15వేల రూపాయల వరకు నష్టపోతున్నామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చామన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పిఆర్సి ని ప్రకటిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చామన్నారు. పదవి విరమణ తర్వాత వచ్చే అన్ని రకాల బెనిఫిట్స్ను తక్షణమే విడుదల చేయాలని కోరామని అందుకు సీఎం అంగీకరించారన్నారు. హెల్త్ కార్డు కలిగిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై దృష్టి సారించాలని కొన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులను అంగీకరించడం లేదని తక్షణమే ఆరోగ్య భద్రతపై తగిన భరోసా ఇవ్వాలని



కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు ఈ ఎల్ లు ప్రకటించారని, మరో నాలుగు ఈ ఎల్ లు పెండింగ్లో ఉన్నాయని వారికి దృష్టికి తీసుకురాగా త్వరలోనే తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. సుదీర్ఘమైన సేవలు అందించిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం నిత్యం పనిచేస్తామని ఎవరికీ ఎలాంటి సమస్య రానివ్వకుండా అండగా ఉంటామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమావేశంలో టీఎస్ జిఆర్ఈఏ గౌరవ అధ్యక్షుడు జి దామోదర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ పాషా నల్గొండ జిల్లా అధ్యక్షుడు జి వెంకట్ రెడ్డి కార్యదర్శి హుస్సేన్, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ వెంకట్ రెడ్డి, తోపాటు మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి ఉపేందర్ రెడ్డి , కోశాధికారి రమేష్, సిహెచ్ గోపయ్య తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి పనులకు పెద్దపీట



-బస్తేపూర్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.. దామరగిద్దలో రూ.48 లక్షల పనులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య శ్రీకారం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 5, (తెలంగాణ పత్రిక)

చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం బస్తేపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చేవెళ్ల



మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు దామరగిద్దలో రూ.48 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయితే వార్డులో రహదారి సౌకర్యం మెరుగుపడటంతో పాటు మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

దామర్లపల్లిలో వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవం

-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా,షాబాద్ మండలం దామర్లపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, జిల్లా



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్దార్నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, స్వరూప, మహేందర్ గౌడ్, సబిత, గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జనార్దన్ రెడ్డి, శ్రీరాం రెడ్డి, యాదయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

33 జిపి భవనాల నిర్మాణానికి 6,60 కోట్ల నిధులు మంజూరు

-ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు

కామారెడ్డి, నవంబర్ 5 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 33 గ్రామ పంచాయతీల భవన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వము 6 కోట్ల 60 లక్షల నిధులను మంజూరు చేసిందని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షలు చొప్పున కాందారి మండలంలోని 9 గ్రామాలకు కోటి లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. బ్రాహ్మణపల్లి, గండిపేట్ తాండ, మదనపల్లి, మొండి సడక్, నర్సాపూర్, పరమళ్ళ తాండ, రాంపూర్ గడ్డ, తిమ్మాపూర్ పంచాయతీలకు నిధులు మంజూరాయండి వివరించారు. గ్రామపంచాయతీలకు సొంత భవనాలు నిర్మిస్తే గ్రామంలో ప్రజలకు కనీస సౌకర్యాల కు అందుబాటులో ఉంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఆయన వివరించారు.



కామారెడ్డి లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్లో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు అద్భుతమైన ప్రతిభ కనబరి చారు

-విద్యార్థినిలకు ప్రిన్సిపల్ డాక్టర్ సి శోభారాణి అభినందనలు తెలిపారు

కామారెడ్డి, నవంబర్ 5 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి కి చెందిన విద్యార్థులు, కామారెడ్డి నందు నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, బహుమతులు గెలుపొందారు. నాటక ప్రదర్శన లో ప్రథమ బహుమతి,జానపద నృత్య ప్రదర్శన లో ప్రథమ బహుమతి, జానపద గాన పోటీలో ద్వితీయ బహుమతి సాధించారు. గెలుపొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్.కే.వనజ, సభ్యులు నవనీత, ప్రియాంక తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.



నూతన ప్రభుత్వ పాఠశాల ప్రారంభం

రూ.22 లక్షలతో భవన నిర్మాణం



కామారెడ్డి , నవంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు కాకతీయనగర్ లో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎస్ సీఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన 3 అదనపు గదులను మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సుమారు రూ.22 లక్షలతో పాఠశాల భవనాన్ని నిర్మించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించిన భారతికి, ఎస్ సీ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని చైర్పర్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ కాసార్ల గోదావరి, కమిషనర్ పర్వతాలు, కౌన్సిలర్లు వినోద రాజు పాటిల్, మాధవి, టీపీవో దేవరాజు, డీఈవో మల్లికార్జున్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడితో సిద్ధన్నపేట సర్పంచ్ భేటీ

-సిద్ధిపేట నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై చర్చ

-మేధావుల విభాగం చైర్మన్ అనంతుల శ్యామ్ మోహన్తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన సంగు పురేందర్



సంగునూరు, నవంబరు 5 (తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా సంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ గురువారం హైదరాబాద్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ను మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేధావుల విభాగం చైర్మన్ అనంతుల శ్యామ్ మోహన్తో కలిసి ఆయన టీపీసీసీ అధ్యక్షుడితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సిద్ధిపేట నియోజక వర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణ, గ్రామీణ ప్రాంతాల్లో పార్టీకి ప్రజల నుంచి లభిస్తున్న స్పందన తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ముఖ్యంగా గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలు ఈ భేటీలో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. సిద్ధిపేట నియోజకవర్గంలో పార్టీ రాజకీయ భవిష్యత్తు, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడం వంటి అంశాలపై జరిగిన ఈ సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామ సర్పంచ్గా బాధ్యతలు నిర్వహిస్తున్న సంగు పురేందర్, పార్టీ నాయకత్వంతో సమావేశం కావడం స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తిని కలిగించింది.

తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ కి ఘన నివాళి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 4:(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమకారుడు జనగామ జిల్లా బచ్చనపేట మండలం కొన్నే గ్రామానికి పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మణ్ గౌడ్ అప్పుల బాధతో మృతి చెందడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో బుధవారం కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వం గుర్తించకపోవడంతో ఉద్యమకారులుతో ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను వెంటనే గుర్తించి ఉద్యమకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రత్యేక గుర్తింపు కార్డులు పెన్షన్ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు దశరథ నాయక్, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుడు డైమండ్ చిన్న, బీసీ జేఏసీ కోకన్వీనర్ దాశరాజు జయరాజు, సోమాజికవేత్త తెలంగాణ ఉద్యమకారుడు ఎండి మహిమూద్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి నక్క నాగరాజు, చీదళ్ళ సత్యనారాయణ, వేముల లింగయ్య , తడకమళ్ళ విజయ్ కుమార్, వెంపటి బాల సైదయ్య, మాన్య నాయక్, వరగాని కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

GENERAL NEWS

ముళ్లపదల్లో పసి పాప రక్షించిన స్థానిక పోలీసులు



కామారెడ్డి, నవంబర్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ శివారులో ఎల్పుగొండ రోడ్డు పక్కన పొదల్లో ఒక అపుడెపుట్టిన ఆడ శుశువును వడేసి గుర్తుతేలియని వ్యక్తులు వెళ్ళిపోగా సమయానికి అక్కడే వ్యవసాయ భూమి కలిగిననేతుల భాస్కర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సకాలంలో స్పందించి ఆ పాపను రక్షించి శిశుసంక్షేమ అధికారులకు అప్పగించడం జరిగింది ఆపాపను కాపాడిన పోలీసులకు స్థానికులు అభినందనలు తెలిపారు.

మాచర్ల నిత్యకు ఘన సన్మానం జిల్లా యాదవ సంఘం



కరీంనగర్ జిల్లా నవంబర్ 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఇటీవల ఢిల్లీ పార్లమెంట్లో గలం వినిపించి గుర్తింపు పొందిన గుంటూరు పల్లెకు చెందిన మాచర్ల నిత్యను జిల్లా యాదవ సంఘం నాయకులు కరీంనగర్ లో ఘనంగా సన్మానించారు ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు నిత్య ఉన్నత శిఖరాలను అధిరోహించి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు భాష వేణి మల్లేశం యాదవ్ మంచాల రవి యాదవ్ కూకట్ల సంతోష్ యాదవ్ మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 22న అఖండ హనుమాన్ చాలీసా పారాయణం



కరీంనగర్ జిల్లా నవంబర్ 5 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ అశోక్ నగర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈనెల 22న ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 12 గంటల అఖండ హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం నిర్వహించనున్నారు ఈ సందర్భంగా టవర్ సర్కిల్లో పోస్టర్లు కరపత్రాలు ట్రస్ట్ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

పట్టా భూమి పేరుతో రూ.15 లక్షలకు టోకరా

-ప్రభుత్వ భూమిని అంటగట్టి వ్యాపారికి కుచ్చుటోపీ..

తండ్రీకొడుకులపై పోలీసు కేసు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 5,(తెలంగాణ పత్రిక)

భూమి కొనుగోలు వ్యవహారంలో ఓ వ్యాపారి రూ.15 లక్షలు మోసపోయిన ఘటన రంగారెడ్డి జిల్లా,షాద్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఎలికట్ట గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా నమ్మించి విక్రయించినట్లు ఆరోపణలు రావడంతో తండ్రీకొడుకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్లోని కొండాపూర్కు చెందిన వ్యాపారి మారాబోయిన సదానంద్ (56) ఫిర్యాదు ప్రకారం.. సుమారు మూడేళ్ల క్రితం ఎలికట్ట గ్రామ పరిధిలోని పలు సర్వే నంబర్లలో ఐదు ఎకరాల 19 గుంటల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 71లోని 19 గుంటల భూమిని విక్రయిస్తామని సంజీవయ్య, ఆయన కుమారుడు సాయి సంప్రదించారు. అది పట్టా భూమి అని నమ్మించడంతో వారి మాటలు విశ్వసించిన సదానంద్ రూ.15 లక్షలు చెల్లించి రసీదు పొందారు. అయితే, అనంతరం ఆ భూమి పట్టా భూమి కాదని, ప్రభుత్వ భూమిగా వివాదంలో ఉన్నట్లు తెలిసిందని బాధితుడు పేర్కొన్నారు. ఈ విషయంపై నిలదీయగా తనను దుర్భాషలాడటంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంజీవయ్య, ఆయన కుమారుడు సాయిపై బీఎన్ఎస్లోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై ఆర్. శ్రీకాంత్ నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మతమార్పిడుల పేరుతో భౌతిక దాడులు..ఇదేనా ధర్మం...?

భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక.ఇక్కడ భిన్నమైన మతాలు,భిన్నమైన ఆచారాలు,భిన్నమైన విశ్వాసాలు కలిగిన ప్రజలు శతాబ్దాలుగా కలిసి జీవిస్తున్నారు.ఒకరు దేవాలయానికి వెళ్తారు.మరొకరు చర్చికి వెళ్తారు..ఇంకొకరు మసీదులో ప్రార్థిస్తారు. మరికొందరు ఏ మత విశ్వాసాలనూ అనుసరించకుండా జీవిస్తారు.ఇది భారతీయ సమాజంలోని వైవిధ్యం.ఈ వైవిధ్యాన్ని గౌరవించడమే ప్రజాస్వామ్య సంస్కృతి.అయితే ఇటీవలి కాలంలో మతమార్పిడులు జరుగుతున్నాయనే ఆరోపణలతో కొందరు వ్యక్తులు, కొన్ని బృందాలు భౌతిక దాడులకు దిగుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.ఎవరైనా బలవంతంగా,ప్రలోభాలకు గురిచేసి,మోసపూరిత పద్ధతుల్లో మతమార్పిడులకు పాల్పడుతున్నారని అనుమానం ఉంటే దానిపై విచారణ జరిపించేందుకు చట్టాలున్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు.కానీ,ఆరోపణ ఎదుర్కొంటున్న వ్యక్తులపై దాడులు చేయడం,ప్రార్థనా సమావేశాలను అడ్డుకోవడం,మహిళలు,పిల్లలను భయభ్రాంతులకు గురిచేయడం ఏ విధంగా సమర్థనీయం? మతాన్ని కాపాడుతున్నామనే పేరుతో మనిషిపై దాడి చేయడం ఏ ధర్మం?

-మతమార్పిడి ఆరోపణే నేర నిర్ధారణ కాదు

ఒక వ్యక్తి తన మతాన్ని మార్చుకున్నాడని,మరొక మతాన్ని అనుసరిస్తున్నాడని మాత్రమే అతడిని నేరస్థుడిగా చూడలేం.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి మనస్సాక్షి స్వేచ్ఛతో పాటు తన మతాన్ని స్వేచ్ఛగా ప్రకటించుకునే, ఆచరించే, ప్రచారం చేసుకునే హక్కును కల్పిస్తుంది.అయితే ఈ హక్కు ప్రజాశాంతి,ఆరోగ్యం,నైతికతకు లోబడి ఉంటుంది. అలాగే ఇతర చట్టాల పరిధిలోనూ ఉంటుంది. మత ప్రచారం చేయడం ఒక హక్కు.కానీ,బలవంతం చేయడం,మోసం చేయడం,ప్రలోభాలకు గురిచేసి మతం మార్చించడం చట్టపరమైన ప్రశ్నలకు తావిస్తుంది.ఈ రెండింటి మధ్య ఉన్న తేడాను గుర్తించాల్సిన బాధ్యత సమాజంపై ఉంది.ఒక వ్యక్తి తన ఇష్టంతో మతాన్ని స్వీకరిస్తే అది అతని వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించిన విషయం.అదే బలవంతం, మోసం లేదా చట్టవిరుద్ధమైన ప్రలోభాల ద్వారా జరిగితే దానిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. అంతే కానీ,ప్రతి మత ప్రచారాన్ని మతమార్పిడిగా,ప్రతి ప్రార్థనా సమావేశాన్ని కుట్రగా చిత్రీకరించడం ఎంత వరకు సమంజసం?

-ధర్మం అంటే దాడులు చేయడమా?

ధర్మం గురించి మాట్లాడేవారు ముందుగా ధర్మంలోని మానవీయ విలువలను అర్థం చేసుకోవాలి. సహనం, కరుణ, దయ,సత్యం,అహింస ఇవన్నీ భారతీయ ధార్మిక సంప్రదాయాల్లోనూ ప్రధానమైన విలువలు. ఒక వ్యక్తి మరొక మతాన్ని అనుసరిస్తున్నాడని అతడిని కొట్టడం, అవమానించడం, బహిరంగంగా బెదిరించడం, ప్రార్థన చేసే హక్కును అడ్డుకోవడం ద్వారా ఏ మతానికి గౌరవం పెరుగుతుంది? ఒక మతం గొప్పదని నిరూపించుకోవడానికి మరో మతాన్ని అవమానించాల్సిన అవసరం ఏముంది? తమ విశ్వాసంపై నిజమైన నమ్మకం ఉన్నవారు ఇతరుల విశ్వాసాలను చూసి ఎందుకు భయపడాలి? తమ మతంలోని మంచితనాన్ని,మానవీయతను ఆచరణలో చూపించకుండా ఇతరులపై దాడులకు దిగడం ఏ రకమైన మత రక్షణ? మతం పేరుతో మనుషుల మధ్య విద్వేషాలు పెంచడం వల్ల సమాజానికి జరిగే నష్టాన్ని కూడా ఆలోచించాలి.

-చట్టం ఉంది..దాన్ని అమలు చేయాల్సింది ప్రభుత్వమే

భారతదేశంలో మత స్వేచ్ఛకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంది.అదే సమయంలో బలవంతపు లేదా మోసపూరిత మతమార్పిడులను నిరోధించేందుకు చట్టపరమైన నిబంధనలు కూడా ఉన్నాయి. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల్లో ఈ అంశానికి సంబంధించిన చట్టపరమైన పరిధి,నిబంధనలు వేర్వేరుగా ఉండవచ్చు.ఎక్కడైనా చట్టవిరుద్ధమైన మతమార్పిడులు జరుగుతున్నాయని ఆధారాలుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలి.విచారణ జరగాలి.తప్పు చేసినట్లు నిరూపితమైతే చట్టం ప్రకారం శిక్షించాలి. అదే సమయంలో తప్పుడు ఆరోపణలతో వ్యక్తులపై దాడులకు దిగేవారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, పోలీసు వ్యవస్థది, న్యాయస్థానాలది. ఏ వ్యక్తికీ, ఏ సంస్థకీ తానే న్యాయమూర్తిగా మారి శిక్షలు విధించే అధికారం లేదు.

-మెజారిటీ,మైనారిటీ అనే తేడా లేకుండా మానవత్వమే ముఖ్యం

భారతదేశంలో హిందువులు,ముస్లింలు,క్రైస్తవులు,సిక్కులు,బౌద్ధులు,జైనులు తదితర మతాల ప్రజలు నివసిస్తున్నారు. ఎవరి విశ్వాసం వారిది.ఒకరి మత స్వేచ్ఛను మరొకరు గౌరవించాలి. మెజారిటీ మతానికి చెందినవారైనా, మైనారిటీ మతానికి చెందినవారైనా రాజ్యాంగం ముందు అందరికీ సమానమైన పౌర హక్కులు ఉంటాయి. ఒకవేళ ఒక మతానికి చెందిన వ్యక్తి మరొక మతంపై విద్వేషాన్ని రెచ్చగొడితే దానిని కూడా ప్రశ్నించాలి.మతం ఏదైనా సరే..చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.అదే సమయంలో మతం పేరుతో దాడులకు దిగినా చర్యలు తప్పవు.సమాజంలో మత సామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు,మీడియా కూడా బాధ్యతా యుతంగా వ్యవహరించాలి. నిర్ధారణ కాని ఆరోపణలను ప్రచారం చేయడం,ఒక మతంపై మరొక మతాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సమాజంలో అశాంతికి దారితీస్తుంది. అందుకే మతమార్పిడులను అడ్డుకుంటున్నామనే పేరుతో ఒక మనిషిని కొట్టడం,అతని ప్రార్థనను భగ్నం చేయడం,అతని కుటుంబాన్ని భయపెట్టడం ద్వారా ఏ ధర్మాన్ని కాపాడుతున్నాం? ఒకరి విశ్వాసాన్ని బలవంతంగా మార్చలేనట్లే, మరొకరి విశ్వాసాన్ని బలవంతంగా తొలగించలేం కదా. హిందువుగా ఉండటం తప్పు కాదు.క్రైస్తవుడిగా ఉండటం తప్పు కాదు.ముస్లింగా ఉండటం తప్పు కాదు.ఏ మతాన్నీ అనుసరించకుండా ఉండటం కూడా ఒక వ్యక్తిగత నిర్ణయం.కానీ,మతం పేరుతో మనిషిపై దాడి చేయడం మాత్రం నాగరిక సమాజం అంగీకరించకూడని చర్య.మతాన్ని రక్షించాలంటే ముందు మానవత్వాన్ని రక్షించాలి.ధర్మాన్ని నిలబెట్టాలంటే ముందు న్యాయాన్ని గౌరవించాలి.విశ్వాసాన్ని కాపాడాలంటే ముందు మనిషి ప్రాణానికి, గౌరవానికి విలువ ఇవ్వాలి. ఎందుకంటే ఒక విషయం స్పష్టంగా గుర్తుంచుకోవాలి.దేవుడి పేరుతో మనిషిని కొట్టడం భక్తి కాదు..మతం పేరుతో విద్వేషాన్ని పెంచడం ధర్మం కాదు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సంస్కృతి కాదు.విశ్వాసాన్ని ప్రశ్నించే హక్కు ఉంది..హింసించే హక్కు ఎవరికీ లేదు.మత స్వేచ్ఛకు రాజ్యాంగం రక్షణ..చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం ఎవరికీ లేదు.

"ఖని" లో సిపిఐ నేతల అరెస్టు కేసులను తీవ్రంగా ఖండిస్తున్నాం

-ఎమ్మెల్యే , సీఐ నియంత పోకడలపై ముఖ్యమంత్రి సమగ్ర విచారణ చేపట్టాలి.

-సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి ధ్వజం.

తెలంగాణ పత్రిక నవంబర్ 05 రామగుండం :

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తిలక్ నగర్ , ఎల్బీనగర్ శాఖల ఆధ్వర్యంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి పేరుతో స్థానిక రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చిరు వ్యాపారులను ఇబ్బందుల గురిచేస్తూ కూల్చివేతల ప్రారంభించి నెలలు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేకుండా చిరు వ్యాపారం వీధిన పడేయడం వల్ల ఆర్థిక నష్టం జరుగుతుందని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ చౌరస్తాలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపే కార్యక్రమం నిర్వహిస్తే స్థానిక వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి కార్యక్రమం వద్దకు వచ్చి సిపిఐ నాయకుల పై విచక్షణ రహితంగా ప్రవర్తించి సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య ఒక ప్రజా ప్రతినిధి అనే గౌరవం లేకుండా ఆగౌరవంగా చేయి వేసుకొని మెడలపై దెబ్బలు కొట్టి షర్ట్ చింపి అసభ్య పదజాలంతో తన ఇష్టానుసారంగా దూషణలు చేస్తూ మీ సంగతి చెప్తా అని ఒక దొంగ వలె ఈడ్చికేలి నటువంటి సంఘటనపై సిపిఐ పార్టీ మాజీ శాసన సభ్యులు జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజా పోరాటాలలో కమ్యూ నిస్టులు ఎప్పుడు ముందుంటారని స్థానిక శాసనస భ్యులకు గుర్తు చేశారు, మీలాంటి శాసనసభ్యులు మంత్రులను ఎంతోమందిని చూశామని నీ నియంత పోకడలను తగ్గించుకోవాలని హెచ్చరించారు. ఈ పారిశ్రామిక ప్రాంతంలో ఏదైతే షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మిస్తామని స్థల పరిశీలన చేసి స్థానిక మేయర్ తోని ఆ ప్రాంతాన్ని పరిశీలించిన తర్వాత స్థానిక రామగుండం జిఎం లలిత్ కుమార్ స్వయంగా వచ్చి కొబ్బరికాయ కొట్టిన తర్వాత కూడా ఎలా వాటిని నేలమట్టం చేస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. పొట్టకూటికి బతికే దుకాణదారులపై ఎమ్మెల్యే కన్ను ఎందుకు పడిందో తెలియదు గానీ ఆయనే కట్టుకో మనడం మళ్ళీ ఆయనే కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎక్కువ భూభాగం సింగరేణిదే ఉంటది కనుక సింగరేణి అధికారులతో ప్రోసిడింగ్ కాపీలు ఇప్పించి మున్సిపల్ అనుమతులు ఇప్పించిన అనంతరం



నిర్మాణాలు చేపట్టాలని స్థానిక శాసనస భ్యుడికి హితువు పలికారు. కమ్యూనిస్టు నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోమని అన్యాయం జరిగితే ఖచ్చితంగా ఎదురు తిరిగి పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు. గోదావరిఖని సీఐ విచక్షణ కోల్పోయి సిపిఐ నాయకులను ఒక ప్రజా ప్రతినిధిని ఈ విధంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా పరిగణిస్తున్నామని సీఐ తన తీరు మార్చుకోకపోతే కమ్యూనిస్టు పార్టీ నుండి ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా చాడ తో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు శనగరపు చంద్రశేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆరేపల్లి మానస్ కుమార్ ఉన్నారు.

ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పాటించాలి

తెలంగాణ పత్రిక, నవంబర్ 05మందమర్రి:

మండలంలో ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు నిబంధనల ప్రకారం ఎరువులు అందేలా చూడాలనే ఉద్దేశంతో వ్యవసాయ శాఖ అధికారులు గురువారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఇంటర్నల్ స్క్వాడ్ ఇన్స్పెక్షన్లో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) మంచిర్యాల మామిడి కృష్ణ,మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయితో కలిసి మండలంలోని పులిమడుగు, మందమర్రి గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకా ణాల్లో ఎరువుల నిల్వలు,విక్రయాల రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్ను అధికారులు పరిశీలించారు. డీలర్లందరూ తమ స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్స్ను ఎప్పటి కప్పుడు అప్డేట్గా ఉంచుకోవాలని ఏడీఏ సూచించారు. ప్రతిరోజూ విధిగా స్టాక్ బోర్డును అప్డేట్ చేయాలని,దుకాణంలో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎరువుల విక్రయాలకు సంబంధించి ఈ-పాస్ యంత్రంలో నమోదైన నిల్వలకు, వాస్తవంగా దుకాణంలో ఉన్న గ్రౌండ్ బ్యాలెన్స్కు ఎలాంటి వ్యత్యాసం ఉండకూడదని డీలర్లకు స్పష్టం చేశారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటిం చాలని సూచిం చారు. రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు తావు

లేకుండా వ్యవహరించాలని అధికారులు డీలర్లకు సూచించారు. వ్యవసాయ శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.